



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
ఏప్రిల్ 27, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# మోదీతో ఫైనల్స్



## అసెంబ్లీ ఎన్నికలు సెమీ ఫైనల్స్ మాత్రమే సీఎం రేవంత్‌రెడ్డి

### ఇప్పుడు పాకిస్తాన్ జట్టు లాంటి మోదీతో కొట్లాడాలి...

### బీజేపీ నేతలు తెలంగాణపై ముప్పేట దాడి చేస్తున్నారు

### మతం పేరుతో రాజకీయం చేస్తున్నారు..

### బిడ్డకు బెయిల్ కోసం బీజేపీతో కేసీఆర్ లోపాయికారీ ఒప్పందం

హైదరాబాద్ : 'రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు సెమీ ఫైనల్స్ మాత్రమే. ఇప్పుడు ఫైనల్స్ ఆడుతున్నాం. సెమీస్‌లో బంగ్లాదేశ్ జట్టు లాంటి కేసీఆర్‌ను ఓడించాం. ఇప్పుడు పాకిస్తాన్ జట్టు లాంటి మోదీతో కొట్లాడాలి. బీజేపీ నేతలు అమిత్‌షా, జేపీ నడ్డా సహా ముఖ్య నేతలు తెలంగాణపై ముప్పేట దాడి చేస్తున్నారు. ప్రభుత్వ ఏజెన్సీలను ఉపయోగిస్తున్నారు. మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారు. కష్టపడి తెచ్చిన ప్రభుత్వాన్ని కూల్చేయాలని చూస్తున్నారు. సోషల్ మీడియా కార్యకర్తల రెక్కల కష్టంతో ఏర్పడిన ప్రభుత్వమిది. దీన్ని మీరే కాపాడుకోవాలి. ప్రతి నిమిషం అలర్ట్‌గా ఉండాలి. 14 ఎంపీ సీట్లలో విజయమే లక్ష్యంగా పనిచేయాలి. రేవంత్ లేకపోతే చాలు.. ఎవరైనా ఫర్వాలేదు అనే పరిస్థితికి బీఆర్ఎస్ నేతలు వచ్చారు. బిడ్డ కవిత బెయిల్ కోసం బీజేపీతో కేసీఆర్ లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నారు..' అని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో, ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ జిల్లా పెద్దశంకరంపేటలో జరిగిన జనజాతర సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. బీజేపీ అంటే బ్రిటిష్ జనతా పార్టీ 'పదేళ్ల పాలనలో మోదీ, కేసీఆర్ దేశాన్ని, రాష్ట్రాన్ని దోచుకున్నారు. దేశంలో రిజర్వేషన్లను రద్దు చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కుట్రలు చేస్తున్నారు. ఈ ఎన్నికలు దేశానికి అత్యంత కీలకం. రిజర్వేషన్లు రద్దు చేయాలనే ఉద్దేశంతోనే 400 సీట్ల నినాదాన్ని బీజేపీ చేస్తోంది. రిజర్వేషన్లు రద్దు చేసి ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీలకు అమ్మేసే కుట్ర జరుగుతోంది. బీజేపీ అంటే భారతీయ జనతా పార్టీ కాదు. బ్రిటిష్ జనతా పార్టీగా మారింది. బ్రిటిష్ వాళ్ల మాదిరిగానే మోదీ దేశాన్ని దోచుకొనేందుకు రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్నారు. ఏళ్ల తరబడి కులగణన జరగడం లేదు. దీంతో బీసీలకు జనాభా లెక్కల ప్రకారం దక్కాల్సిన లబ్ధి దక్కడం లేదు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కులగణన జరిగితేనే రిజర్వేషన్ కల్పించడం సాధ్యమవుతుంది..' అని రేవంత్ అన్నారు. 'లోక్‌సభ ఎన్నికల్లో 12 సీట్లలో గెలిపిస్తే ఏడాదిలో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని కేటీఆర్ అంటున్నారు. అదెలా సాధ్యం? ఇక్కడ అల్లాటప్పాగా కూర్చున్నామా? తండ్రి పేరు చెప్పుకొని కుర్చీలోకి వచ్చామా? బిడ్డ కవిత బెయిల్ కోసం బీజేపీతో కేసీఆర్ లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నారు. తన బిడ్డ కోసం జహీరాబాద్ స్థానాన్ని బీజేపీకి తాకట్టు పెట్టారు. జహీరాబాద్‌లో బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్‌ను గెలిపించే కుతంత్రంలో మెదక్‌లో గాలి అనిల్‌కుమార్‌కు టికెట్ ఇవ్వాల్సి ఉండగా జహీరాబాద్‌లో ఇచ్చి గాలికి వదిలేశారు. తెలంగాణ రాష్ట్రం సాధించేందుకు 60 ఏళ్లుగా అనేక పోరాటాలు జరిగాయి. చివరకు సోనియమ్మ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చింది. కానీ రాష్ట్రంలో ఎవరికీ ఉద్యోగాలు రాకపోగా కేసీఆర్ కుటుంబానికి.. కొడుకు, కూతురు, అల్లుడుతో పాటు ఆయన బంధువులందరికీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రి పదవులు దక్కాయి. పదేళ్లుగా గడీల్లో తెలంగాణ తల్లిని బందీ



# చూస్తూ ఊరుకోను.. యుద్ధమే

## మహబూబ్‌నగర్ కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్

### కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను నాశనం చేస్తున్నారు

### పదేళ్లు పాలించిన బీజేపీ పేదలకు ఏం చేసింది?

### డీకే అరుణ ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారు?

మహబూబ్‌నగర్: 'ప్రాణాలకు తెగించి చచ్చినా పర్వాలేదు అనుకుని ఆమరణ నిరాహార దీక్షతో తెలంగాణ కోసం పోరాడా. కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను నా కళ్లముందే నాశనం చేస్తుంటే చూస్తూ ఊరుకోను. యుద్ధమే..యుద్ధం చేసేందుకు మీరు నాకు బలం ఇవ్వాలి..'అని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు విజ్ఞప్తి చేశారు. దేశాన్ని పదేళ్లుగా పాలించిన బీజేపీ పేదలకు ఏం చేసిందని ప్రశ్నించారు. అచ్ఛే దిన్ వచ్చిందా? సచ్చే దిన్ వచ్చిందా? అని మండిపడ్డారు. బీఆర్ఎస్ బస్సు యాత్రలో భాగంగా శుక్రవారం మూడోరోజు మహబూబ్‌నగర్ పట్టణంలో కేసీఆర్ రోడ్ షో నిర్వహించారు. క్లాక్‌టవర్ సెంటర్‌లో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. బేటీ పడావో, మేక్ ఇన్ ఇండియా, సబ్‌కా సాత్, డిజిటల్ ఇండియా వంటి వంద నినాదాలు ఇచ్చిన బీజేపీ ఒక్కటైనా నిజం చేసిందా? ఆత్మనిర్భర్ భారత్ ఎక్కడుంది? నేను గెలిస్తే రూ.15 లక్షలు వస్తయి అని నరేంద్ర మోదీ పదేళ్ల కింద చెప్పిండు. వచ్చాయా ఎవరికైనా? దేశంలో 18 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. భర్తీ చేయకపోతే నిరుద్యోగం ఎట్ల పోవాలి? నల్లచట్టాలు తెచ్చినందుకు ఢిల్లీ దగ్గర రైతులు ధర్నా చేశారు. దాదాపు 750 మంది రైతులు చనిపోయారు. పోలీసు కంచెలు పెట్టి వారిని కొట్టారు తప్ప రానియ్యలే. నేను మన రాష్ట్రం తరపున పంజాబ్‌కు పోయి చండీగఢ్‌లో 750 మంది రైతులకు సాయం చేశా..'అని కేసీఆర్ చెప్పారు.



# ప్రధాని మోడీలో ఓటమి భయం

### వేదికలపై ఏడ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదు

### దేశ సంపదను బడా పారిశ్రామికవేత్తల పాలు చేశారు

### కాంగ్రెస్ రాగానే పేదలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తాం

### కర్నాటక ఎన్నికల ప్రచారంలో రాహుల్

బిజాపూర్,ఏప్రిల్ 26 : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవలకాలంలో ఎన్నికల ప్రసంగాల్లో నెర్వస్‌గా కనిపిస్తున్నారని, కొద్ది రోజుల తర్వాత బహుశా స్టేజిపైనే ఆయన కన్నీళ్లు కార్చే అవకాశం లేకపోలేదని కాంగ్రెస్ సీనియర్ నేత

మిగతా 2 లో

నేను రాజీనామాతో వచ్చా..

# రేవంత్ ఎక్కడ?

### మేధావుల చేతికి రాజీనామా లేఖ అందిస్తున్నా

### ఆగస్టు 15లోగా రుణ మాఫీతోపాటు 6 గ్యారెంటీలను ఈ సర్కారు అమలు చేస్తే..వాళ్లే స్పీకర్‌కు ఇవ్వొచ్చు: హరీశ్

హైదరాబాద్/అఫ్జల్‌గంజ్, ఏప్రిల్ 26 : రుణమాఫీపై సవాళ్లు, ప్రతి సవాళ్ల నేపథ్యంలో రాజీనామా పత్రం జేబులో పెట్టుకొని సిద్ధంగా ఉండాలంటూ సీఎం చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. ఈ మేరకు

మిగతా 2 లో



## మంత్రి సురేఖపై ఎన్నికల

# సంఘం ఆగ్రహం

### కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని సీరియస్

### స్టార్ కంపెయినర్‌గా బాధ్యతతో మెలగాలని హితవు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 : కొండా సురేఖ ఈ నెల 1వ తేదీన వరంగల్‌లో మీడియా సమావేశంలో కేటీఆర్‌పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ ఈ నెల 6న మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, దాసోజు శ్రవణ్

మిగతా 2 లో



# తెలంగాణలో మండుటెండలు

### వచ్చే ఐదురోజులు వడగాలులు

### గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలుగా నమోదు

### పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌ను జారీ

### వాతావరణశాఖ అధికారుల హెచ్చరిక



5

# హరీష్ రావు డ్రామాలు కట్టిపెట్టు

### ఇదో కొత్త అగ్గిపెట్టె డ్రామా తప్ప మరోటి కాదు

### రాజీనామాను స్పీకర్ ఫార్మాట్‌లో ఇవ్వు

### రుణమాఫీ చేసి తీరుతాం..నీ రాజీనామాను తీసుకుంటాం

### హరీష్‌రావు సవాల్‌పై ఘాటుగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి

.. వివరాలు 5లో





## వెల్డింగ్ చేస్తుండగా మంటలు అంటుకొని..

### లోపల చిక్కుకున్న ఆరుగురిని కాపాడిన 15 ఏళ్ల బాలుడు

నందిగామ/షాద్‌నగర్: రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలోని అల్లెన్ హెూమియో, హెర్బల్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ కర్మాగారంలో శుక్రవారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో పరిశ్రమ కాలిబూడిదై రూ. కోట్లలో ఆస్తినష్టం సంభవించగా ఓ 15 ఏళ్ల బాలుడి సాహసం ఆరుగురి నిండు ప్రాణాలను కాపాడింది. పరిశ్రమ ఆవరణలో కొందరు మరమ్మతు పనుల్లో భాగంగా వెల్డింగ్ చేస్తుండగా ఎగసిపడ్డ నిప్పురవ్వలు పక్కనున్న థర్మోకోల్, స్పాంజ్‌లపై పడ్డాయి. దీంతో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. ఆపై క్షణాల్లోనే మంటలు ఆ పక్కనే నిల్వ ఉన్న రసాయనాలకు అంటుకోవడంతో ఫ్యాక్టరీ మొత్తం దగ్ధమైంది. ప్రమాద సమయంలో 70 మంది కార్మికులు విధుల్లో ఉండగా వెల్డింగ్ చేస్తున్న వారితోపాటు పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. అయితే బయ టకు వెళ్లేందుకు వీల్లేక ఆరుగురు అక్కడే చిక్కుకుపోయారు.

# టీడీపీలో చేరిన డొక్కా మాణిక్య వరప్రసాద్

ఈ ఉదయం వైసీపీకి గుడ్ బై చెప్పిన మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ సాయంత్రానికి టీడీపీలో చేరారు. తన మద్దతుదారులతో కలిసి చంద్రబాబు సమక్షంలో ఆయన టీడీపీ కండువా కప్పుకున్నారు. గతంలో తెలుగుదేశం పార్టీలో కొనసాగిన మాణిక్య వరప్రసాద్ 2020 మార్చిలో వైసీపీలో చేరారు. ఆయన తాడికొండ అసెంబ్లీ టికెట్ ఆశించారు. అయితే, వైసీపీ హైకమాండ్ తాడికొండ టికెట్ ను మేకతోటి సుచరితకు కేటాయించింది. ఈ నేపథ్యంలో, కొంతకాలంగా మాణిక్య వరప్రసాద్ వైసీపీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారు. ఇవాళ గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్ష పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ క్రమంలో ఆయన నాలుగేళ్ల తర్వాత తిరిగి టీడీపీ గూటికి చేరినట్టయింది.



## చెల్లెలి బట్టలపై కామెంట్లు చేసే దిగజారుడు వ్యక్తి ఈ ముఖ్యమంత్రి: పవన్ కల్యాణ్

**రాజోలు నియోజకవర్గంలో వారాహి విజయభేరి సభ**

**సీఎం జగన్ పై విమర్శలు గుప్పించిన పవన్ కల్యాణ్**

**వైసీపీ మరోసారి గెలిస్తే రాష్ట్రంలో మహిళలకు రక్షణ ఉండదని వ్యాఖ్య**

వైసీపీ మరోసారి గెలిస్తే రాష్ట్రంలో ఆడబిడ్డలకు రక్షణ ఉండదని జనసేనాని పవన్ కల్యాణ్ అన్నారు. కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం మలికిపురంలో వారాహి విజయభేరి సభకు పవన్ కల్యాణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తన ప్రసంగంలో సీఎం జగన్ పై ధ్వజమెత్తారు. సొంతచెల్లెలు వేసుకున్న బట్టలపైనే కామెంట్లు చేసే దిగజారుడు వ్యక్తి ఈ ముఖ్యమంత్రి అని ఘాటుగా విమర్శించారు. "చెల్లెలి బట్టలను ఎవరైనా చూస్తారా? ఫలానా రంగు దుస్తులు వేసుకుంటే ఎవరైనా, ఏమైనా అంటామా? గ్రీన్ కలర్ పై ద్వేషం ఉంటే పచ్చని చెట్లను చూడడం మానేస్తామా? పసుపు రంగు చొక్కాలపై కోపంతో బంతిపూల దండలను దేవుళ్లకు, విగ్రహాలకు వేయడం మానేస్తామా? ఎవరు ఏ బట్టలు వేసుకుంటే ఏంటి? ఇతడు ఎంత దిగజారుడు వ్యక్తి అంటే... మా ఇంట్లో నా భార్యను అన్నాడు, చంద్రబాబు గారి భార్యను అన్నాడు,



నా వ్యక్తిగత జీవితాన్ని తిట్టాడు... ఇవాళ ఇంకా దిగజారిపోయి సొంత చెల్లెల్ని తిడుతున్నాడు. వివేకా కూతుర్ని తిడుతున్నాడు" అంటూ పవన్ మండిపడ్డారు.



## రంజిత్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం

సరూర్ నగర్, వార్త మిర్రర్ : సరూర్నగర్ డివిజన్లో చేవెళ్ల పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా సరూర్నగర్ పట్టణంలోని చౌడీ పరిసర ప్రాంతాలు శివాలయం పరిసర ప్రాంతాలు కుమ్మరి బస్తి బాపునగర్ పోచమ్మ బస్తి (SC బస్తీ ) లలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను వెంటబెట్టుకొని ఇంటింటికి రాష్ట్రంలో 3 నెలల్లో అమలు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను ఈ ఐదు సంవత్స రాలలో పార్లమెంట్ సభ్యులుగా రంజిత్ రెడ్డి గారు చేసిన సంక్షేమ కార్యక్రమాలను దేశంలో కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటేయాల్నో ప్రజలకు వివరిస్తూ మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బేర బాలన్న (బాలకిషన్ ) పారుపల్లి దయాకర్ రెడ్డి ఆకుల అరవింద్ కుమార్ సరూర్నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ యాదవ్ చిక్కుల శివప్రసాద్ ఆధ్వర్యంలో పాదయాత్ర చేస్తూ పార్లమెంట్ సభ్యులుగా రంజిత్ రెడ్డి ని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతున్న భావి భారత ప్రధాని రాహుల్ గాంధీకి మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని సరూర్నగర్ డివిజన్ కాలనీలలో గతంలో మంత్రిగా పనిచేసిన సబితా ఇంద్రారెడ్డి పూర్తిగా నిర్లక్ష్యం వహించారని ఈసారి సరూర్నగర్ డివిజన్లో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ తీసుకొచ్చే విధంగా శక్తివంచన లేకుండా కృషి చేస్తామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఇమ్రాన్ నయీమ్ అలీ భాయ్ షఫీ భాస్కర్ గుల్షన్ నాగేష్ నాగమణి అరుణక్క.. బాపునగర్ శ్రీనివాస్ కందాడి జంగారెడ్డి లోడి నరసింహ గౌడ్ NSUI ఉపాధ్యక్షులు చింతకింది రంజిత్ మొగిళ్ళ మల్లేష్ VSN శ్రీనివాస్ కందుల రాము లక్ష్మయ్య అయితగోని రమేష్ గౌడ్.. ఐతరాజు రమేష్ అఫ్జల్ తో పాటు వందలాది మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు

# హైకోర్టు శాశ్వత జడ్జీలుగా జస్టిస్ శ్రీనివాస్‌రావు,జస్టిస్ రాజేశ్వర్‌రావు

హైదరాబాద్: హైకోర్టులోని అదనపు న్యాయమూర్తులు జస్టిస్ జగ్గన్నగారి శ్రీనివాస్‌రావు, జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావును శాశ్వత న్యాయమూర్తులుగా నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇద్దరు న్యాయమూర్తులను శాశ్వత న్యాయమూర్తులుగా నియమించాలని ఫిబ్రవరి 13న హైకోర్టు కొలీజియం నిర్ణయించింది. ముఖ్యమంత్రి, గవర్నర్లు దీనికి సమ్మతి తెలియ జేశారు. అనంతరం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బీఆర్ గవాయిలతో కూడిన కొలీజియం సమావేశమై శాశ్వత న్యాయమూర్తులుగా నియామకానికి జస్టిస్ శ్రీనివాసరావు, జస్టిస్ రాజేశ్వర్‌రావుకు తగిన అర్హతలు ఉన్నాయని నిర్ణయించింది. వారిద్దరినీ శాశ్వత న్యాయమూర్తులుగా నియమించాలని ఈ నెల 16న కేంద్రానికి సిఫార్సు చేసింది. ఈ సిఫార్సులను ఆమోదించిన కేంద్రం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే వారం వారు బాధ్యతలు స్వీకరించనున్నారు. సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేటలో 1969, ఆగస్టు 31న జగ్గన్నగారి శ్రీనివాస్‌రావు జన్మించారు. ఆయన తల్లిదండ్రులు లక్ష్మీబాయి, మాణిక్యరావు. పాఠశాల విద్య లింగన్నపేటలో.. గంభీరావుపేట ప్రభుత్వ కళాశాలలో ఇంటర్, హైదరాబాద్ నారాయణగూడలోని భవన్స్ న్యూ సైన్స్ కళాశాల నుంచి డిగ్రీ చేశారు. ఓయూ నుంచి బీఏ, ఎల్ఎల్‌బీ పూర్తి చేశారు. 1999 ఏప్రిల్ 29న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. తొలుత జి.కృష్ణమూర్తి వద్ద జూనియర్‌గా పనిచేశారు. రిట్ సర్వీస్, నాన్ సర్వీస్ మ్యాటర్స్, సివిల్, క్రిమినల్ కేసులకు సంబంధించి ట్రయల్ కోర్టులు, హైకోర్టులు, ట్రిబ్యునళ్లలో సమర్థంగా వాదనలు వినిపించారు. 2006 నుంచి స్వతంత్ర న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారు. 2015 నుంచి న్యాయమూర్తి బాధ్యతలు చేపట్టే వరకు సింగరేణి కాలరీస్ లిమిటెడ్ స్టాండింగ్ కౌన్సిల్‌గా పనిచేశారు. 2022 ఆగస్టు 16న హైకోర్టు అదనపు జడ్జిగా బాధ్యతలు చేపట్టారు. దాదాపు ఈ రెండేళ్లలో కొన్ని వేల కేసుల్లో తీర్పులు వెలువరించారు. ఆయనకు భార్య శ్రీలత ఇద్దరు పిల్లలు ప్రణీత్, ప్రక్షిప్త ఉన్నారు. మహబూబాబాద్ జిల్లా సూదన్‌పల్లిలో 1969 జూన్ 30న నామవరపు రాజేశ్వర్‌రావు జన్మించారు. తల్లిదండ్రులు గిరిజాకుమారి, సత్యనారాయణరావు. పాఠశాల విద్య వరంగల్‌లో.. హైస్కూల్, ఇంటర్ గోవిందరావుపేటలో.. డిగ్రీ మహబూబాబాద్‌లో పూర్తి చేశారు. ఓయూ నుంచి లా డిగ్రీలో ఉత్తీర్ణత సాధించారు. 2001 ఫిబ్రవరి 22న న్యాయవాదిగా ఉమ్మడి ఏపీ బార్ కౌన్సిల్‌లో ఎన్‌రోల్ అయ్యారు. తొలుత సీవీ రాములు కార్యాలయంలో న్యాయవాదిగా పనిచేశారు. 2015లో ఉమ్మడి హైకోర్టులో కేంద్ర ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులై 2019 వరకు విధులు నిర్వర్తించారు. యూజీసీ న్యాయవాదిగానూ పనిచేశారు. 2016 ఏప్రిల్ నుంచి అక్టోబర్ 2019 వరకు ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ట్రిబ్యునల్ ప్యానల్‌గా విధులు నిర్వహించారు. 2019 నవంబర్ నుంచి అసిస్టెంట్ సొలిసిటర్ జనరల్‌గా పనిచేస్తూ 2022 ఆగస్టు 16న అడిషనల్ జడ్జిగా పదోన్నతి పొందారు. దాదాపు ఈ రెండేళ్ల కాలంలో కొన్ని వేల కేసుల్లో తీర్పులు వెలువరించారు.







## ఇదిగో నా రాజీనామా

**లేఖతో గన్‌పార్కు అమరవీరుల స్తూపం వద్దకు హరీశ్‌రావు**

**సీఎం రేవంత్‌కు నిజాయతీ ఉంటే రాజీనామా చేయాలి**

**జర్నలిస్టులకు రాజీనామా లేఖను ఇచ్చిన సిద్దిపేట ఎమ్మెల్యే**

హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు ఆగస్టు 15లోపు అమలు చేయకుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదవి నుంచి తప్పుకోవాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఒకవేళ సీఎం రేవంత్ చెప్పిన గడువులోపు హామీలు అమలు చేస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీ నామా చేస్తానని హరీశ్ ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్ర అసెంబ్లీకి ఎదురుగా ఉన్న గన్‌పార్కులోని అమురువీరుల స్తూపం సాక్షిగా తన రాజీనామా పత్రాన్ని హరీశ్‌రావు జర్నలిస్టులకు అందజేశారు. ఆగస్టు 15లోపు రేవంత్ ప్రభుత్వం హామీలు అములు చేస్తే తన రాజీనామా పత్రాన్ని స్పీకర్‌కు పంపాలని ఆయన కోరారు. అమరవీరుల స్తూపం వద్దుకు రావడం రేవంత్‌కు కుదరకపోతే ఎవరైనా ప్రతినిధి ద్వారా రాజీనామా లేఖ పంపాలని సవాల్ చేశారు.

### అమరుల స్తూపం వద్దకు హరీశ్‌రావు

రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, ఆరు గ్యారంటీలు, 13 హామీలు ఆగస్టు 15లోపు అమలు చేయకపోతే సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని మూడు రోజుల క్రితం మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్ చేశారు. హామీలు అమలు చేస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. అసెంబ్లీ ఎదురుగా ఉన్న అమరవీరుల స్తూపం వద్దకు 26వ తేదీ ఉదయం 10 గంటలకు రాజీనామా పత్రంతో రావాలని హరీశ్‌రావు సవాల్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం హరీశ్‌రావు కోకాపేటలోని తన నివాసం నుంచి ఎమ్మెల్యే కాలేురు వెంకటేశ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, పార్టీ నేతలు లక్ష్మారెడ్డి, ఒంటేరు ప్రతాప్‌రెడ్డితో కలిసి గన్‌పార్కు వద్దకు బయలుదేరారు.

## హరీశ్.. పేజీన్నర లేఖ రాసి రాజీనామానా?

**రాజీనామా చేస్తే స్పీకర్ ఫార్మాట్‌లో ఉండాలి**

**ఆర్థిక మంత్రిగా ఒకటో తేదీన**

**ఉద్యోగులకు వేతనాలు ఇవ్వని వ్యక్తి హరీశ్..**

**మాజీ మంత్రిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ధ్వజం**

హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావుపై రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర రాజకీయాల్లో హరీశ్ రావు ఓ జోకర్‌లా మారారని, ఆయన అన్నీ హౌలా(పులిష్) పనులు చేస్తున్నారని అందుకే ఆయన్ను హౌవ్లేష్‌రావు అంటారని మండిపడ్డారు. ఎమ్మెల్యేగా రాజీనామా చేయడానికి సిద్ధపడితే.. ఆయన స్పీకర్ ఫార్మాట్‌లో లేఖ ఇవ్వాలే తప్ప.. సుదీర్ఘంగా పేజీన్నర లేఖ రాసి రాజీనామా చేస్తు న్నట్లు ప్రకటించడం ఏమిటని మంత్రి కోమటిరెడ్డి నిలదీశారు. శుక్రవారం ఆయన హైదరాబాద్‌లో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డితో కలిసి మీడియా తో మాట్లాడారు. ఆగస్టు 15వ తేదీలోగా రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటిస్తే..ఆ ఒక్క హామీ కాదు.. మొత్తం 13 హామీలు నెరవేర్చాలని.. లేదంటే రాజీనామాకు సిద్ధం కావాలని హరీశ్ సవాల్ చేస్తూ.. ఓ డూప్లికేట్ రాజీనామా పట్టుకుని అమరవీరుల స్తూపం వద్ద రాజీనామా డ్రామాలు ఆడుతున్నారని



ఎద్దేవా చేశారు. దమ్ముంటే మెదక్‌లో బీఆర్ఎస్ అభ్యర్థికి డిపాజిట్ తెచ్చుకోవాలని హరీశ్‌రావుకు సవాల్ విసిరారు.

### హరీశ్‌కు మతిభ్రమించింది

అధికారం పోయాక హరీశ్‌కు మతిభ్రమించిందని మంత్రి విమర్శించారు. ఆర్థిక మంత్రిగా ఉండి ఉద్యోగులకు ఒకటో తారీఖు జీతాలు ఇవ్వడం చేతకాని ఈ దద్దమ్మ, ఇవ్వాళ తాము ఒకటో తారీఖు జీతాలు ఇస్తుంటే ఓర్వలేకపోతున్నాడని నిందించారు. ఆయన, ఆయన మామ చేసిన రూ.లక్షల కోట్ల అప్పులకు ప్రతినెలా రూ.26 వేల కోట్ల వడ్డీలు కడుతున్నామని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు.

## కేటీఆర్‌పై వ్యాఖ్యలు.. మంత్రి కొండా సురేఖకు ఈసీ వార్నింగ్..

హైదరాబాద్: మంత్రి కొండా సురేఖపై కేంద్ర ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఇటీవల చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో ఆమెను ఈసీ హెచ్చరించింది. ఎన్నికల వేళ జాగ్రత్తగా మాట్లాడాలని సూచించింది. ఆరోపణలు చేసే సమయంలో బాధ్యతగా వ్యవహరించాలని, స్టార్ క్యాంపెయినర్‌గా, మంత్రిగా మరింత బాధ్యతగా ఉండాలని హితవు పలికింది. కాగా ఈనెల ఒకటవ తేదీన వరంగల్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ విమర్శలు గుప్పించారు. ఫోన్ టాపింగ్ వ్యవహారంలో కేసీఆర్, కేటీఆర్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌తో ఎంతోమంది హీరోయిన్లను బ్లాక్ మెయిల్ చేశారని, అధికారులను బదిలీ చేశారని, అనేకమందిని ఉద్యోగాలు కోల్పోయి జైలుకు వెళ్లేలా చేశారన్నారని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లింది. బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ ఈసీకి ఫిర్యాదు చేసిన క్రమంలో నేడు మంత్రి వ్యాఖ్యలను తప్పుబట్టింది ఎన్నికల సంఘం.





## సుప్రీంకోర్టు తీర్పు ప్రతిపక్షాలకు చెంపపెట్టు: మోదీ

ఈవీఎంలలో పోలైన మొత్తం ఓట్లను వీవీప్యాట్ స్లిప్పులతో క్రాస్ చెక్ చేయడానికి నిరాకరిస్తూ సుప్రీంకోర్టు తీర్పును వెలువరించిన సంగతి తెలిసిందే. దీనిపై ప్రధాని మోదీ స్పందిస్తూ... సుప్రీంకోర్టు తీర్పు ప్రతిపక్షాలకు చెంపపెట్టు అని అన్నారు. సుప్రీం తీర్పుతో దేశ ప్రజలకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈవీఎంలపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ కు ఇది చెంప దెబ్బ అన్నారు. ప్రజాస్వామ్యానికి ఈరోజు గొప్ప రోజని చెప్పారు. ఈవీఎంలపై విపక్షాలు స్వార్థ ప్రయోజనాల కోసం ప్రతి రోజూ విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. బ్యాలెట్ బాక్సులను దోచుకోవాలని కలలు కంటున్న వారి కుట్రలకు సుప్రీంకోర్టు తీర్పుతో పెద్ద దెబ్బ తగిలిందని అన్నారు. బీహార్ లోని అరారియాలో బహిరంగ సభలో ప్రసంగిస్తూ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ పార్టీ హిందువుల పట్ల పక్షపాత వైఖరిని ప్రదర్శిస్తోందని మోదీ మండిపడ్డారు. మన దేశంలోని వనరులపై తొలి హక్కు పేదలదేనని చెప్పారు. ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీల హక్కులను హరించడానికి కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని విమర్శించారు.




## ప్రగతిలో ఘనంగా ఆశాంకుర కల్చరల్ డే వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 26రాయికల్ పట్టణ కేంద్రంలోని ఆర్.ఆర్ కన్వెన్షన్ హాల్లో ప్రగతి ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఆశాంకుర -2024 కల్చరల్ డే వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. 2023- 24 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటో బహుకరించారు.అనంతరం యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా ఏర్పాటు చేసి,మెడల్ తో పాటు సర్టిఫికెట్ అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పప్పెట్ డాన్స్, స్త్రీలపై జరుగుతున్న అకృత్యాలను ఎలా ఎదుర్కోవాలో తెలిపే నృత్యం, కాంచన నృత్యం, తండ్రి కూతుర్ల ప్రేమను తెలిపే పాటలు, జానపద నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలె శేఖర్ మాట్లాడుతూ, తల్లిదండ్రులకు పాఠశాల పై ఉన్న నమ్మకమే ఆశాంకుర అని, విద్యార్థులలో దాగి ఉన్న నృత్య కళలను వెలికి తీయడం కోసమే ఆశాంకుర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని శాలువా, మెమొంటోతో యాజమాన్యం సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాలె జయశ్రీ, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గా జోగినిపెల్లి తిరుపతి గౌడ్ ని యామకం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 26రాయికల్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గా తెలంగాణ ఉద్యమ కారుడు పార్టీ సీనియర్ నాయకులు జోగినిపెల్లి తిరుపతి గౌడ్ ని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఆదేశంతో నియమించినట్టు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కోల శ్రీనివాస్ ప్రకటించారు.

## బీఎస్పీ పార్టీకి కీలకనేతల రాజీనామా

### జగిత్యాల జిల్లా ఇంచార్జి మద్దెల నారాయణ జిల్లా ఉపాధ్యక్షుడు దేవ్ సింగ్ రాథోడ్

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 26:జగిత్యాల జిల్లాలో బహుజన సమాజ్ పార్టీకి కీలక నేతలు రాజీనామా చేయడం అపార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది బహుజన సమాజ్ పార్టీకి ముఖ్యనేతలు ఇరువురు మద్దెల నారాయణ దేవ్ సింగ్ రాథోడ్ లు రాజీనామా సమర్పించారుఈ మేరకు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యకులు మంద ప్రభాకర్ కు రాజీనామా లేఖలను శుక్రవారం పంపించినట్లుజగిత్యాల జిల్లా బీఎస్పీ ఇంచార్జి మద్దెల నారాయణ జిల్లా ఉపాధ్యక్షులు దేవ్ సింగ్ రాథోడ్ లు తెలిపారు అనివార్య కారణాల వల్ల రాజీనామా చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారుమద్దెల నారాయణ జగిత్యాల జిల్లాలో బీఎస్పీ పార్టీ బలోపేతానికి పాటుపడడమే కాకుండా జిల్లాలోని జగిత్యాల కోరుట్ల ధర్మపురి మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభ్యర్థుల గెలుపుకోసం కృషిచేశారుమద్దెల నారాయణ నిస్వార్థంగా ప్రజాసేవా చేయాలనే లక్ష్యంతో మండల విద్యాధికారిగా పదవీ విరమణ చేసిన తర్వాత బిఎస్పీలో చేరి జిల్లాలో అన్ని తానై వ్యవహరించి పనిచేశారు. ఎంపీ ఎన్నికల సమయంలో రాజీనామా చేసిన నేతలు కాంగ్రెస్ వైపు మొగ్గుచూపే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

## బీడీ కార్మికులు పిఎఫ్ పాజిటివ్ పెంచాలి జిఎస్టి తగ్గించాలి ఏఐటీయూసీ

### కార్మిక దినోత్సవ సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ



వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 26:జగిత్యాల బీడీ కంపెనీలో బీడీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే ఉత్సవ పోస్టర్ను పోస్టర్ను బీడీ కార్మికులు ప్యా కర్లు శేఖర్లు టెకాదర్లు బట్టీ వాలే కలిసి ఆవిష్కరించారు బీడీ కార్మిక సంఘం నాయకులు ఎండి ముక్రం మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఒక 138వ మే డే ను కార్మికులు జరుపుకోవాలని అన్నారు బీడీ పరిశ్రమలో ఎఐటియుసి పోరాటం వల్ల పీఎఫ్ గ్రాజివిటీ పెన్షన్ అయినవి వస్తున్నవి కేంద్ర ప్రభుత్వం బీడీ కట్టలపై పుర్రె గుర్తు అధికంగా జీఎస్టీ పీఎఫ్ పెన్షన్ తక్కువ చాలా తక్కువ ఇవ్వడం కేంద్ర ప్రభుత్వము బీడీ పరిశ్రమకు చాలా అన్యాయం చేస్తున్నది బీడీ పరిశ్రమల్లో చాలా తక్కువ జీతాలున్నావి కేంద్ర ప్రభుత్వం బీడీ పరిశ్రమను కాపాడాలని దీనిని కుటిరా పరిశ్రమగా మార్చి జీఎస్టీ తగ్గించి బీడీ కార్మికులకు అందరికీ పెన్షన్ ఎక్కువ పెంచాలని జగిత్యాల జిల్లాలో ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మించాలని మరియు బీడీ కార్మికులందరికీ మంజూరు పెరగాలని నెలసరి ఉద్యోగులకు జీతాలు పెరగాలని మేడే సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో రాజేందర్ గణేష్ రాధా కిషన్ రఘు సత్యం కిరణ్ అల్తాఫ్ గాంధీ రమ లలిత ఉమా మరియు మిగతా కార్మికులు పాల్గొన్నారు



## హస్తం పేదల నేస్తం: ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి

శంకర్‌పల్లి: ఏప్రిల్ 26: (వార్త మిర్రర్): హస్తం పేదల నేస్తం అని, హస్తం గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని చేవెళ్ల నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రంజిత్ రెడ్డి మాట్లాడుతూ వంద రోజులలో ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పాలన సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయన్నారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి తెలియపరచాలన్నారు. చేవెళ్ల నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ భీమ్ భరత్ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే రంజిత్ రెడ్డిని గెలిపించాలని, రంజిత్ రెడ్డిని గెలిపిస్తే చేవెళ్ల ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో పిసిసి సెక్రెటరీ ఉదయ్ మోహన్ రెడ్డి, ఐఎన్ టియుసి జనరల్ సెక్రెటరీ శేరి అనంతరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు ప్రకాష్, మండల వైస్ ప్రెసిడెంట్ నసిరుద్దీన్, మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, జడ్పిటిసి గోవిందమ్మ గోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు రాములు, లావణ్య శ్రీనివాస్ రెడ్డి, చంద్రమౌళి, శ్రీనాథ్ గౌడ్, శ్వేతా పాండురంగారెడ్డి, నాయకులు ఎజాస్, కృష్ణారెడ్డి, రాజు గౌడ్, పెంటయ్య, ప్రశాంత్ కుమార్, ప్రవీణ్ కుమార్, శంకర్, రామచందర్, అస్లాం, శ్రీనివాస్ ముదిరాజ్, రఘునందన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రమ్య రెడ్డి, నాగమణి, ప్రత్యూష రెడ్డి, పుష్పమ్మ, సుశీల, అమృత పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు అండగా కాంగ్రెస్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 26 గ్రామాల్లో వ్యవసాయ కూలీలకు వంద రోజుల ఉపాధి కల్పించడానికి నాటి యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి కూలీలకు ఆర్థిక భరోసా కల్పించిందని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి కోడలు తాటిపర్తి శేరిష్మారెడ్డి అన్నారు. శుక్రవారం రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో ఉపాధిహామీ పథకం కూలీలు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా శేరిష్మా రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.500 లకే సిలిండర్ ను ఇవ్వడం జరుగుతుందన్నారు., ఉపాధి హామీ సిబ్బంది ఇచ్చిన కొలతల ప్రకారం పనిచేసి కనీస వేతనం రూ.300 పొందాలన్నారు. పెన్షన్ రాని మహిళలకు నెలకు 2500 అందించనుందని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉపాధి హామీ కూలీలకు కనీస దినసరి వేతనం 400 రూపాయలకు పెంచడం జరుగుతుందన్నారు.బీడీ కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ ఆఫీస్ నిజామాబాద్ లో ఉండడం వల్ల కార్మికులు చాలా దూరం వెళ్లవలసి వస్తుందని, నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి ని ఎంపీగా గెలిపిస్తే ప్రావిడెంట్ ఫండ్ ఆఫీసు,ఈఎస్ఐ హాస్పిటల్ ను జగిత్యాల కు తీసుకురావడం జరుగుతుందని హామీ ఇచ్చారు. కేంద్రంలో బిజెపి, కూడా రాష్ట్రంలో కేసీఆర్ పాలించి ప్రజలకు చేసిందేమీ లేదని, కార్పొరేట్ సంస్థలను పెంచి పోషించారని ఆమె విమర్శించారు.కేసీఆర్ తమ కుటుంబానికి ఆస్తులు సంపాదించి పెట్టారని, కానీ పేద ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని మండిపడ్డారు. నిత్యం



ప్రజల మధ్య ఉంటూ కష్టసుఖాల్లో పాలుపంచుకొని ప్రజా నాయకుడికి పట్టం కట్టాలని కోరారు. బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న జీవన్ రెడ్డిని అత్యధిక ఓట్లతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాటిపర్తి హరిత రెడ్డి, డా గురువారెడ్డి, డా మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్రావు, గుర్రం మహేందర్ గౌడ్,మాజీ జడ్పీటిసి గోపి మాధవి,గోపి రాజరెడ్డి,దిండిగాల రామస్వామి గౌడ్, కొయ్యడి మహిపాల్ రెడ్డి, ప్రసాద్, దుంపల స్వామిరెడ్డి,సోమ వెంకటేష్, బొలిశెట్టి గంగారాం, మల్లిక్ అహ్మద్, దుంపల నర్సారెడ్డి, ముక్కెర నరేష్, మాద నారాయణ,నీలి ఆనందం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## మాణికేశ్వరీనగర్ బస్తీలో రూ.50 కోట్లతో ప్రభుత్వ హాస్పిటల్ ఏర్పాటుకు సీఎం అంగీకారం... దానం నాగేందర్

### మాణికేశ్వరీనగర్ బస్తీలో శ్రీరామ గండికోట వడ్డెర సొసైటీ భవనం ప్రారంభం

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ ఏప్రిల్ 26 ....మాణికేశ్వరీనగర్ బస్తీలో రూ.50 కోట్ల వ్యయంతో ప్రభుత్వ హాస్పిటల్ ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి అంగీకరించారని ఎమ్మెల్యే, సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ పేర్కొన్నారు. శుక్రవారం మాణికేశ్వరీనగర్ బస్తీలో నూతనంగా నిర్మించిన శ్రీరామ గండికోట వడ్డెర సొసైటీ భవనాన్ని డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గం ఇంచార్జి, కంటెస్టడ్ ఎమ్మెల్యే ఆదం స%శీ% తోష్ కుమార్ తో కలిసి భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ బస్తీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. తన గెలుపుతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. తనకు మద్దతు తెలుపాలని విజ్ఞప్తి చేశారు. సికింద్రాబాద్ నియోజక వర్గం కోసం కేంద్ర మంత్రి కిషన్ ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. ఆయన తలుచుకుంటే వంద కోట్ల నిధులను తెప్పించేవాడన్నారు. ఆయన చేసిన అభివృద్ధి ఎక్కడ లేదన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్న 9 క్యాంపు బస్తీల ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్. మంచినీరు, ఇండ్ల సమస్యను పరిష్కరిస్తామని హామి నిచ్చారు. వీరి సమస్యను ఇప్పటికే డిప్యూటీ మేయర్ ద్వారం సీఎంను కలిశామని ఆయన సానుకూలంగా



స్పందించారని పేర్కొన్నారు. వడ్డెర కులస్థుల సంక్షేమం కోసం వడ్డెర కార్పోరేషన్ ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ గండికోట వడ్డెర సొసైటీ అధ్యక్షులు గండికోట కుమార్, ప్రధాన కార్యదర్శి జి. కిరణ్, ఉపాధ్యక్షులు జి. శ్రీనివాస్ సలహాదారులు వెంకటేష్, యాదయ్య, కుమార్, గిరి తో పాటు కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, వి. లాజరస్, లింగయ్య, వెంకటేష్,నరసింహ ముత్యాలు తోపాటు పాల్గొన్నారు

## ఆలనా పాలన..అంత పైసా పైనే ఈ నేలన

### (కవి గాయకులు గోవిందుల జలపతి)



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 26ఆలనా పాలన..అంత పైసా పైనే ఈ నేలనపాలించేది శునకం ఐతే ఏమి..తన వద్ద కనకం ఉంటే చాలు ఈ నేలనతను బతకటానికి, భయపెట్టడానికి అరిచే అరుపులను, సింహగర్జన అంటాను.ఎంగిలి మెతుకుల కోసం మురికి కుప్పల వెంట ఉరుకులాడు తుంటే...పాపం చెప్పులు లేక తిప్పలు పడుతుంది అంటాను.అది శునకం ఐతేనేమి తనవద్ద కనకం ఉంటే చాలు ఈ నేలన.పాలించేది కుంటి గుర్రం ఐతే ఏమి..ఉన్న మూడు కాళ్లకు వెండి తొడుగులు ఉంటే చాలు ఈ నేలన..గుమ్మేడు గుగ్గిలు తిని గురక పెడుతుంటే.రేపటి సవ్వారికి సైరన్ ఊదుతోంది. అటానుఅది కుంటి గుర్రం ఐతే ఏమి..ఉన్న మూడు కాళ్లకు వెండి తొడుగులుండగా.వాడు ఎడ్డివాడు అయితే ఏమి..వాడు గుడ్డి వాడు ఐతే ఏమి....ఎన్నికల వేళా మాకు ఇంత గడ్డి పెడితే చాలు అన్నట్టు సాగే స్థానిక సమరం లో.సామాన్యుడు నిలువగలడ గెలువగలడాఎన్నికల వేళ ఎంత ఖర్చు పెడతాడు అని ఆరాదిస్తున్నాము..ఎంత ఇస్తావు అని బేరం అడుతున్నాము.ఔరా.. బతుకు బాట చూపే ఓటు తో బేరం ఆడే అంత భారం ఐపాయే మన బతుకులు.నోటి మాట రానివాడు సైతం తన ఓటు తో గర్జిస్తాడు.కానీ....నోటుకు ఓటును అమ్ముకొని ప్రశ్నించాల్సిన గో%శీ%తులు పాలకుని ముంగిట మూగ బోతున్నాయి.గుడ్డి వాడు సైతం తన ఓటు తో బతుకు బాట చూపాలి అనుకుంటాడు.కానీ...నోటుకు ఓటును అమ్ముకొని అడ్డదారిలో బ్రతికే వాడికి అధికారం కట్టబెట్టి.బ్రతకడానికి ఏ దారి దొరకని ఎడ్డివాడినీ గుడ్డి వాడిని నేనే.





## కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మిర్యాలగూడ ,ఏప్రిల్:-26 (వార్త మిర్రర్) నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపుకోసం చేసే ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మిర్యాలగూడ నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి మండలంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మండల ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవిదేవులపల్లి మండలంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ కంటే కూడా అధికంగా మెజారిటీ వచ్చే విధంగా ప్రతిఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, నాయకులు పనిచేయాలని.. కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు మన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా బంధువు కుందూరు జానారెడ్డి మనం ఇచ్చే బహుమానం కావాలని అన్నారు... అలాగే ప్రతిఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది ఎంత మంది కొత్త నాయకులు వచ్చి పార్టీలో చేరినా గతం నుంచి పార్టీ కోసం పనిచేసిన నాయకులకే ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ , మండల పార్టీ అధ్యక్షుడు బాలు నాయక్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్కైలాబ్ నాయక్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బుర నర్సయ్య గౌడ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలి

### బిజెపి మాజీ మండల కార్యదర్శి గుండు రాజు గౌడ్



సంస్థాన్ నారాయణపూర్ ఏప్రిల్ 26:( వార్త మిర్రర్ )దేశప్రయోజనాల కాకాంక్షించి బిజెపి పార్టీ గెలుపును ఎవరు ఆపలేరని నారాయణపురం మండలం బిజెపి నాయకులు మాజీ మండల కార్యదర్శి గుండు రాజు గౌడ్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు.. బుర నర్సయ్య గౌడ్ భువనగిరి పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గంలో సుపరిచితుడు వృత్తిరీత్యా డాక్టర్ అయిన నరసయ్య గౌడ్ ఆదుకున్న వ్యక్తి అని అన్నారు. దేశ ప్రయోజనాల కోసం నరేంద్ర మోడీ బాటలో నడిచి మరోసారి నరేంద్ర మోడీని ప్రధాని చేసే బాధ్యత మన అందరి పైన ఉందన్నారు.. బుర నరసయ్య గౌడ్ ని అత్యధిక మెజార్టీతో దేశ అభివృద్ధిలో మనం కూడా భాగస్వామ్యం అవుదామని పిలుపునిచ్చారు.



## ఓటర్ స్లిప్పుల పంపిణి ప్రారంభం

### ఆర్డీఓ శ్రీనివాస్ రావు

మిర్యాలగూడ, ఏప్రిల్ 26:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం పరిధిలో ఓటర్ స్లిప్పుల పంపిణి ప్రారమయిందనిమిర్యాలగూడ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ జి. శ్రీనివాస్ రావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గంలో సుమారు 2,36,304 మంది పురుష, మహిళా ఓటర్లకు ఆయా పోలింగ్ కేంద్రాలలో బూత్ లెవెల్ ఆఫీసర్ల (బిఎల్ఓలు)కు పంపిణి బాధ్యత ఇచ్చామని వారు ఇంటింటికి తిరిగి ఇస్తారని తెలిపారు. స్లిప్పులను ఓటర్లు మే 13వరకు భద్ర పర్చుకుని అందరు పోలింగ్ లో పాల్గొని పోలింగ్ శాతాన్ని పెంచాలని కోరారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగు నీటి సౌకర్యం కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రథమ చికిత్స కౌంటర్ ఏర్పాటు చేస్తున్నామని, వాటిలో వడదెబ్బకు గురి కాకుండ ఓఆర్ఎస్ పాకెట్ల పంపిణి చేస్తామని ఆయన తెలిపారు. ఆయన వెంట స్థానిక తహసీల్దార్ ఎన్.హరిబాబు, కార్యాలయ పరిపాలన అధికారి లక్ష్మి ఉన్నారు.



## ఓటర్ స్లిప్పుల పంపిణిని పరిశీలించిన తహసీల్దార్ హరిబాబు

మిర్యాలగూడ, ఏప్రిల్ 26:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలో ఓటర్ల స్లిప్పుల పంపిణి పనులను స్థానిక తహసీల్దార్ ఎన్. హరిబాబు శుక్రవారం పరిశీలించారు. పట్టణంలోని పోలింగ్ కేంద్రాలైన 92, 93, 94 అశోక్ నగర్ బిఎల్ఓలు ఇంటింటికి తిరిగి ఓటర్ స్లిప్పులు పంపిణి చేస్తున్నారా లేదా అని తహసీల్దార్ పరిశీలించారు. మిర్యాలగూడ పట్టణంలోని 89 పోలింగ్ కేంద్రాల పరిధిలో 90,829 మంది, మండల పరిధిలోని 65 పోలింగ్ కేంద్రాల్లో 54,469 మంది ఓటర్లకు స్లిప్పులు అంద జేసే కార్యక్రమంలో బిఎల్ఓలున్నారని ఆయన తెలిపారు.

# పదేళ్లలో దేశ స్థూల జాతీయో ఉత్పత్తి 30 శాతం పెరిగింది... నీతి అయోగ్ సభ్యులు విజయ్ కుమార్ సరస్వత్

### ఘనంగా ఓయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 26...... పదేళ్లలో దేశ స్థూల జాతీయోత్పత్తి 30 శాతం పెరిగిందని నీతి ఆయోగ్ సభ్యుడు, డీఆర్డీఓ విశ్రాంత డీజీ, పద్మ భూషణ్ డాక్టర్ విజయ్ కుమార్ సారస్వత్ అన్నారు. సమాజాభివృద్ధిలో విజ్ఞాన శాస్త్రాలు చోదకశక్తిగా ఉంటాయని.... అదే సందర్భంలో ఎదురయ్యే సవాళ్లకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత ఉందని చెప్పుకొచ్చారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ 107వ ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులతో కిక్కిరిసిన ఠాగూర్ ఆడిటోరియంలో ప్రసంగించిన వీకే సారస్వత్.... ఉస్మానియా విద్యార్థిగా గర్వపడుతున్నానని అన్నారు. దేశ ఆర్థిక, సామాజిక, విజ్ఞానాభివృద్ధి తీరుతెన్నులను ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జాతీయ భద్రత అత్యంత ప్రధానమైన విషయమని.... రక్షణరంగంలో 1974 నుంచి నేటి వరకు సాధించిన విజయాలను పంచుకున్నారు. కళాశాలల్లో కేవలం విద్యా ప్రయాణం మాత్రమే ఉంటుందని.... ఎంచుకున్న రంగంలో లోతైన పరిశోధనలు, నిత్యం కొత్త విషయాల అన్వేషణ దిశగాసాగాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, ఓయూ పూర్వ విద్యార్థి బుర్రా వెంకటేశం మాట్లాడుతూ విద్యారంగాని ఓయూ చేస్తున్న కృషిని కొనియాడిన ఆయన... మరింత బాధ్యతతో అన్ని రంగాల్లోనూ ఓయూ మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. అకాడమిక్ ఎక్సలెన్స్ , పరిశోధనలు, నైపుణ్యాల ద్వారానే గౌరవం వస్తుందని వివరించారు. రీఫార్మ్, పర్ఫార్మ్, ట్రాన్స్ ఫార్మ్ దిశగా ప్రతి ఒక్కరూ పునరంకితం అయ్యేలా నిర్ధేశించుకోవాలని పిలుపునిచ్చారు. నైపుణ్యం లేని కారణంగా ఉన్నత విద్యావంతులు సైతం కానిస్టేబుల్, డాటా ఎంట్రీ ఆపరేటర్ లాంటి ఉద్యోగాల కోసం వెతుకుతున్నారని..... పరిశ్రమలు తరగతి గదుల్లోకి వచ్చి విద్యార్థులతో చర్చించాలని సూచించారు. అప్పుడే వారికి నైపుణ్యాలు మెరుగుపడతాయని అన్నారు. స్వతహాగ ఉండే అభిరుచులకు సానపెట్టడం ద్వారా ఎంచుకున్న రంగంలో రాణించవచ్చని... అమెరికాలోని ఇమాజియా కార్పొరేషన్ వ్యవస్థాపకులు, సీఈఓ, ఓయూ పూర్వ విద్యార్థి వీణ గుండవల్లి అన్నారు. కళలు కంటూ అందులోనే జీవిస్తూ.... వాటిని సాకారం చేసుకునే దిశగా కృషి చేయాలని సూచించారు. ఎవరికి వారే వనరులను సృష్టించుకునే దిశగా ఆలోచించి ప్రణాళిక వేసుకోవాలన్నారు. ఓయూ ఉపకులపతి ఆచార్య దండెబోయిన రవిందర్ యాదవ్ మాట్లాడుతూ... ఓయూ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని అన్నారు. మూడేళ్లలో ఓయూలో చేపట్టిన సంస్కరణలను వివరించారు. మరో 20ఏళ్లకు సరిపడా మౌళిక వసతులు కల్పించామని.... పరిశోధనలు, నైపుణ్యాల పెంపుకోసం చేపట్టిన చర్యలను వెల్లడించారు. తెలంగాణ మేధో, సాంస్కృతిక రంగాన్ని రూపొందించడంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం పోషించిన పాత్రను రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.లక్ష్మీనారాయణ ఎత్తిచూపారు. స్థిరమైన అభివృద్ధి కోసం నూతన ఆవిష్కరణలు, పరిశోధనల అవసరాన్ని ఒఎస్డీ ప్రొఫెసర్ రెడ్యానాయక్ నొక్కి చెప్పారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ జి. మల్లేశం స్వాగతోపన్యాసం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్ని రంగాల్లోనూ సమాజానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం అందిస్తున్న సేవలను గుర్తు చేశారు. ఓయూ 107వ ఆవిర్భావ వేడుకలను విజయ వంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఫౌండేషన్ డే ఉత్సవాల్లో భాగంగా మధ్యాహ్నం విద్యార్థుల కేరింతల నడుమ సాంస్కృతిక కార్యక్రమాలు అట్టహాసంగా సాగాయి. ఓయూ విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ రాజేంద్ర నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి.... ప్రకృతి కవి, రచయిత జయరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ సమాజంతో పెనవేసుకున్న ఆట, పాట బంధాన్ని వివరించారు. తన రచనలు, పాటలను విద్యార్థులతో పంచుకున్నారు. ఆయా కళాశాలల నుంచి విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాన్ని కల్చరల్ కమిటీ ఛైర్మన్ ప్రొఫెసర్ సూర్య ధనుంజయ్, ప్రొఫెసర్ కృష్ణ చైతన్య, ప్రొఫెసర్ మాధవి సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్, డీన్లు, విభాగాధిపతులు,సీనియర్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, విద్యార్థులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అద్దె బకాయిలు చెల్లించలేదని

### ఈఎస్ఐ డిస్పెన్సరీకి తాళం వేసిన యజమాని

### ఇబ్బందులు పడ్డ రోగులు





మిర్యాలగూడ, ఏప్రిల్ 26:-( వార్త మిర్రర్) అద్దె బకాయిలు చెల్లించలేదని మిర్యాలగూడ లోని ఈఎస్ఐ డిస్పెన్సరీకి భవన యజమాని తాళం వేశారు. దీంతో శుక్రవారం వైద్య సేవలు నిలిచిపోయి రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వివరాలకు వెళితే నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురంలో కార్మికులకు వైద్య సేవలు అందించే ఈఎస్ఐ డిస్పెన్సరీ ఆసుపత్రిని 2017లోకి అద్దె భవనంలోకి మార్చారు. రెండు సంవత్సరాల పాటు సక్రమంగా అద్దె చెల్లించిన ఈఎస్ఐ ఉన్నతాధికారులు బడ్జెట్ లేదని గత 19 నెలలుగా అద్దె బిల్లులు పెండింగ్లో ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. వరంగల్ రీజియన్ పరిధిలో 15 డిస్పెన్సరీలు ఉండగా స్వంత భవనాలు పోను మిగిలిన అద్దె భవనాల్లో కొనసాగుతున్న డిస్పెన్సరీలకు గత కొన్ని నెలలుగా అద్దె బకాయిలు పెండింగ్ లో పడ్డాయి. ఈ విషయంపై గత ప్రభుత్వంలో ఉన్నత అధికారులు పలుమార్లు అద్దె బకాయిలు చెల్లించాలని విజ్ఞప్తి చేసిన నిధులు లేక నిలిచిపోయాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రావడంతో అద్దె బిల్లులు వస్తాయని ఆశించిన భవనాల యజమానులకు తీవ్ర నిరాశ ఎదురైంది. అద్దెలు రాకపోవడంతో భవనాల యాజమాన్యాలు పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి నిధులు విడుదల చేయాలని పలుమార్లు కోరారు. అయిన అద్దె బకాయిలు రాకపోవడంతో మిర్యాలగూడలోని భవన యజమాని కర్నాటి కృష్ణ డిస్పెన్సరీకు తాళం వేశారు. 19 నెలల బకాయిలు సుమారు 8.23 లక్షల వరకు పెండింగ్ లో ఉన్నాయి. డిస్పెన్సరీ ఆసుపత్రికి తాళం వేయడంతో ఓపిలు నిలిచి పోయాయి. దీంతో వైద్య సేవలు కూడా పూర్తిగా నిలిచిపోయాయి. వైద్య సేవలు పొందెందుకు, మందుల కోసం ఆసుపత్రికి వచ్చిన రోగులు సేవలు లేకపోవడంతో నిరాశతో తిరిగి వెళ్ళిపోయారు. శని, ఆదివారాలు ఆసుపత్రికి సెలవు ఉండడంతో దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడే రోగులు మందులు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పలుమార్లు ఉన్నతాధికారులకు అడిగాం...యజమాని కృష్ణ తన భవనాన్ని 2017లో ఈఎస్సీ ఆసుపత్రి డిస్పెన్సరీకి అద్దెకు ఇచ్చాను. ముందు రెండు సంవత్సరాలు పాటు సకాలంలో అద్దె బిల్లులు చెల్లించారు. 2019 నుంచి అప్పుడప్పుడు అద్దె బిల్లులు ఇస్తున్నారు. అయిన ఓపిక పట్టాము. గత 19 నెలల నుంచి అద్దె బిల్లులు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాము. గతంలో సంవత్సరానికి ఓసారి అద్దెలు చెల్లించేవారు. ఇప్పుడు ఏకంగా 19 నెలలుగా అధికారులు, ప్రభుత్వం అద్దె బిల్లులు ఇవ్వకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం. ఈ విషయంపై ఇప్పటికే ప్రభుత్వం ఉన్నత అధికార దృష్టికి తీసుకెళ్లాం తప్పని పరిస్థితిలో భవనానికి తాళం వేయాల్సి వచ్చింది.ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాం.....ఆస్పత్రి డాక్టర్ అరుణాచలంభవనం అద్దె బకాయిల విషయంపై ఇప్పటికే అనేకమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఈ భవనానికి నెలకు 45,765 రూపాయల చొప్పున చెల్లిస్తున్నాం. గత 19 నెలలుగా అద్దె బకాయి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఈఎస్ఐ ఆసుపత్రులు, డిస్పెన్సరీల పరిస్థితి ఇంతే ఉందన్నారు. ఈ విషయం పై ఇప్పటికే రీజియన్ డైరెక్టర్కు సమాచారం ఇచ్చామన్నారు. నిధుల విడుదల కోసం అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని రీజినల్ జాయింట్ డైరెక్టర్ పెండింగ్ ఉన్న అద్దె బకాయిల చెల్లింపు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.

# శ్రీలంక అమ్మాయి.. తెలంగాణ అబ్బాయి

### ఎల్లలు దాటిన ప్రేమ ఒక్కటైన వేళ

### హిందూ సాంప్రదాయపద్ధంగా ఘనంగా వివాహం

### హాజరైన ఎమ్మెల్యే సంజయ్ కుమార్





వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 26ప్రేమకు అవధులు లేవు అనడానికి నిలువెత్తు నిదర్శనం ఈ జంట. శ్రీలంకలో పుట్టిన అమ్మాయి తెలంగాణలో పుట్టిన అబ్బాయి ఉపాధి నిమిత్తం విదేశాల్లో పనిచేస్తుండగా వారి మధ్య చిగురించిన ప్రేమ వివాహానికి దారి తీయగా ఇరువురి కుటుంబ సభ్యుల ప్రోద్బలంతో శుక్రవారం నాడు కలియుగ దైవం లక్ష్మీనర సింహస్వామి ఆలయంలో ఒక్కటయ్యారు. అబ్బాయికి తల్లిదండ్రులు ఎవరూ లేకపోవడంతో సొంత అక్క బావలు అండగా నిలిచి వరుడు పెళ్లిని ఘనంగా నిర్వహించారు. జగిత్యాల జిల్లాలో మెట్పల్లి మండలం మూడు బొమ్మల మేడిపల్లి( పడమర) గ్రామానికి చెందిన జోరిగే అశోక్,శ్రీలంక దేశానికి చెందిన సమన్వి అలియాస్ మరియా లు స్వదేశాల్లో చదువుకొని ఉపాధి నిమిత్తము జోర్డాన్ దేశానికి వెళ్లగా వారిద్దరి మధ్య అక్కడే ప్రేమ చిగురించింది.వారు ఇరువురు తమ తల్లిదండ్రులను కుటుంబ సభ్యులను ఒప్పించడానికి వారి వారి స్వస్థలాలకు తిరిగివచ్చారు.ఇదే నేపథ్యంలో అమ్మాయి సమన్వి తమ తల్లిదండ్రులతో కలిసి దుబాయ్ దేశంలో నివాసం ఉండగా వారి తల్లిదండ్రులను ఒప్పించి మెప్పించి అశోక్ నీ దుబాయ్ రప్పించేందుకు వీసాను పంపింది. అక్కడ అమ్మాయి అబ్బాయి ఇద్దరు కలిసి అమ్మాయి వారి తల్లిదండ్రుల ప్రో ద్బలంతో భారతీయ సంస్కృతి పద్ధతిలో వివాహం చేసుకోవడానికి ఒప్పించారు. దీంతో వరుడు అశోక్ తన తల్లిదండ్రులు మరణించడంతో వారి అక్క బావ అయినా రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన చేగంటి శేఖర్,పూజిత లకు తెలపడంతో, వారు వదువు వరుడికి పెళ్లి చేసేందుకు ముందుకు రావడంతో,వదు వరులు ఇద్దరికీ అక్క బావ కుటుంబ పెద్దలుగా మారి హిందూ సాంప్రదాయ బద్ధంగా మండలంలోని భూపతిపూర్ గ్రామ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఘనంగా వివాహాన్ని జరిపించారు.ఇట్టి వివాహ కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి పిఎంపి మండల అధ్యక్ష కార్యదర్శులు చేగంటి శేఖర్, మచ్చ సందీప్, గ్రామ మాజీ సర్పంచ్ వాసరి ఎంపీటీసీ బెజ్జంకి మోహన్, వైస్ ఎంపీపీ మహేశ్వర రావు, ఆర్ఎంపి పి.ఎం.పి మండల ఈదుల లక్ష్మణ్ కుమార్ గోవర్ధన్,స్థానిక ప్రెస్ క్లబ్ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోచమ్మ గుడి లో విగ్రహం ప్రతిష్టాపన ఉత్సవాలు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 26రాయికల్ మండలం లోని ఒడ్డెలింగాపూర్ గ్రామంలో నిర్మితమైన పోచమ్మ ఆలయంలో శనివారం నుంచి పోచమ్మ పోతురాజు బలిపీఠం సారలమ్మ నీరలమ్మ ప్రతిష్ట ఉత్సవాలు ప్రారంభం అవుతాయని గ్రామ తాజా మాజీ సర్పంచ్ పాలకుర్తి రవి నాయకులు అనుపురం రాజన్న, సింగిల్ విండో డైరెక్టర్ నాగుల మల్లయ్య, యాచమనేని దీపక్ రావు, గడ్డం రాజారెడ్డి తెలిపారు. పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో వేములవాడ వేదపండితులు కె.రాజేందర్ శర్మ పర్యవేక్షణలో ప్రతిష్టా కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలోభాగంగా విగ్రహాల ఊరేగింపు జలాధివాసం ఫలపుష్పాధివాసం హొమం తదితర ప్రత్యేక పూజలు జరుగుతాయని వివరించారు



## రెండో సెట్ నామినేషన్ దాఖలు చేసిన ముల్కల్ల రాజేంద్రప్రసాద్



మందమర్రి ఏప్రిల్ 26: వార్త మిర్రర్ ప్రతినిధి పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పట్టణానికి చెందిన ముల్కల్ల రాజేంద్రప్రసాద్ శుక్రవారం రెండో సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.ముందుగా మండలంలోని బొక్కలగుట్ట గాంధారి మైసమ్మ అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ కు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేముల వీరేందర్, కళ్యాణపు చిట్టిబాబు, చల్లూరి శ్రీహరి, సాతారపు నారాయణ పాల్గొన్నారు.



## బిజెపిలో చేరిన నియోజకవర్గ నాయకులు

మందమర్రి ఏప్రిల్ 26: వార్త మిర్రర్ ప్రతినిధి మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తుల సమ్మయ్య, చెన్నూరు మున్సిపల్ కౌన్సిలర్ జాడి సురేఖ తిరుపతి, చెన్నూరు పట్టణ నాయకులు గర్రెపల్లి శాంతా వెంకట నరసయ్య, కమ్మల శ్రీనివాస్ లు శుక్రవారం బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ నాయకత్వంలో బిజెపి పార్టీలో చేరారు. హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, చెన్నూరు అసెంబ్లీ కన్వీనర్ అక్కల రమేష్, అదిలాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ కొలిపాక కిరణ్ కుమార్ లు పాల్గొన్నారు.



## గొల్లూరి సాయికుమార్-సిరివెన్నెల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి

యాదాద్రి వార్తా మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణపురం రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో మండల బీజేవైఎం ఉపాధ్యక్షుడు గొల్లూరి సాయికుమార్ సాగర్-సిరివెన్నెల వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, నారాయణపురం బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షుడు గొల్లూరి యాదగిరి సాగర్, గూడూరి ఇంద్రసేనారెడ్డి, దోసర్ల ఆంజనేయులు, బల్గూరి నవీన్ సాగర్ పాల్గొన్నారు



## సింగరేణి కార్మికుల పని వేళలు మార్చాలి

మందమర్రి ఏప్రిల్ 26: వార్త మిర్రర్ ప్రతినిధి వేసవికాలం అధిక ఉష్ణోగ్రతలతో సింగరేణి కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతూ, అనారోగ్యం పాలు అవుతున్నారని యాజమాన్యం వెంటనే స్పందించి, కార్మికుల పని వేళలు మార్చాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరిగి నాలుగు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ యాజమాన్యం ఎన్నికల్లో గెలిచిన ఏఐటీయూసీ సంఘానికి గుర్తింపు పత్రం ఇవ్వలేదని, దీంతో నిర్ణయాత్మక సమావేశాలు జరగక కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆరోపించారు. వేసవికాలం ఎండ అధిక ఉష్ణోగ్రతలతో కార్మికులు అనారోగ్యం పాలు కాకుండా ఉండేందుకు యాజమాన్యం వెంటనే పని వేళలు మార్చాలని కోరగా ఏరియా యాజమాన్యాన్ని కోరిన పట్టించుకోవడంలేదని,కార్పొరేట్ నుండి ఆదేశాలు రావాలని మీనమేషాలు లెక్కిస్తున్నారని విమర్శించారు. అధిక ఉష్ణోగ్రతలకు ఓర్చి సింగరేణి కార్మికులు కష్టపడి విధులు నిర్వహిస్తున్నారని, పనివేళలో మారిస్తే ఎంతో కొంత ఉపశమనం కలుగుతుందని కోరినప్పటికీ, ఏసీ గదుల్లో కూర్చుండే అధికారులు స్పందించడం లేదని, దీనితో కార్మికులపై వారికున్న శ్రద్ధ తేటతెల్లమవుతుంది విమర్శించారు.వేసవి తాపానికి కార్మికులు అనారోగ్యం పాలై,వారికి ఏమైనా జరిగితే సింగరేణి యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఓసీపీలలో వాటర్ స్ప్రే కొరకు మూడు ట్యాంకర్ల నడపాల్సి ఉండగా కేవలం ఒక్క ట్యాంకర్ తోనే వాటర్ స్ప్రే చేయించడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి, కార్మికుల పని వేళలు మార్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న, పొద్దుటూరు బిజెపి నాయకులు



శంకర్ పల్లి: ఎప్రిల్ 26:(వార్త మిర్రర్): పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, పొద్దుటూరు గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తమ ప్రచారాన్ని మరింత వేగవంతం చేశారు, శుక్రవారం పొద్దుటూరు గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రతి గడపకు వెళ్ళి,ప్రతి ఒక్క ఓటరు ను కలుస్తూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ ప్రభుత్వ పథకాలను క్షుణ్ణంగా వివరిస్తూ, మరోసారి నరేంద్ర మోడీ నాయకత్వం లోని భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తు పైన మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని, సుస్థిర పాలన కేవలం నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని వివరించారు. మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా, చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా నరేంద్ర మోడీ బలపరిచిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి కమలం పువ్వు గుర్తు పైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకుందామని, ఓటర్లను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇన్చార్జ్ ఏనుగు సంజీవరెడ్డి, బిజెపి గ్రామ పార్టీ అధ్యక్షులు పులకండ్ల సుధాకర్ రెడ్డి, బూత్ నెంబర్ 100 అధ్యక్షులు నగేష్ ముదిరాజ్, బూత్ నెంబర్ 101 కార్యదర్శి చాకలి శ్రీకాంత్, బిజెపి సీనియర్ నాయకులు మేకల గోపాల్ రెడ్డి ఏనుగుమహేందర్ రెడ్డి, మండల బిజెపి ఉపాధ్యక్షులు సింహం రాజు, మోటె యాదయ్య, ఏనుగు కాంతి రెడ్డి,ఎనికెపల్లి రాఘవేందర్, శ్రీకాంత్, పెద్దలు పట్నం మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి విలువ లేదా?

### పార్టీ కష్టకాలంలో కష్టపడ్డ వారికి గుర్తింపు లేకపోవడం దారుణం

### అసెంబ్లీ ఎన్నికల తర్వాత పార్టీలో చేరిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం ఎంతవరకు సమంజసం?



శంకర్‌పల్లి: ఏప్రిల్ 26: (వార్త మిర్రర్): కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి గుర్తింపు లేకుండా పోయిందని శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, నసీరుద్దీన్ అన్నారు. శుక్రవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రికా ప్రతినిధులతో వారు మాట్లాడుతూ స్థానికంగా కొంతమంది నాయకులుగా చలామణి అవుతున్న వాళ్ళు చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని తప్పుదోవ పట్టిస్తున్నారని, పార్టీ కోసం కష్టపడ్డ వారిని గుర్తించకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ అపహాస్యం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. గ్రామాలకు చెందిన సీనియర్ నాయకులు సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే క్రమంలో మమ్మల్ని పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించారని వారు దుయ్యబట్టారు. సీనియర్ నాయకులు పార్టీకి అవసరమా వద్దా అని వారు ప్రశ్నించారు? పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలోకి వచ్చేవారిని చూసుకొని నాయకులుగా చలామణి అవుతున్న వారు చేస్తున్న చేష్టలు జుగుప్సాకరంగా ఉన్నాయని వారు పేర్కొన్నారు. అందరినీ కలుపుకు పోయి సమన్వయంతో ముందుకు వెళ్తేనే పార్టీకి భవిష్యత్తు ఉంటుందని, ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే బిఆర్ఎస్ పార్టీకి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రెడ్డి, పొద్దుటూరు గ్రామ అధ్యక్షుడు రంగారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి, నాయకులు ఏ నరసింహారెడ్డి, పి నర్సింహారెడ్డి లు ఉన్నారు.

# ఓయూ వాణిజ్య శాఖ ఇండియన్ అకౌంటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ సెమినార్




సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 26... ఉస్మానియా విశ్వవిద్యాలయం 'ఎమర్జింగ్ టెక్నాలజీస్ అండ్ సస్టైనబుల్ అకౌంటింగ్ః డైమెన్షన్ అండ్ డైరెక్షన్స్ ఫర్ ఎక్స్ప్లోర్ న్యూ ఎమర్జింగ్ టెక్నాలజీస్ అండ్ సస్టైనబుల్ అకౌంటింగ్ ప్రాక్టీసెస్' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం వాణిజ్య శాఖ, ఇండియన్ అకౌంటింగ్ అసోసియేషన్, హైదరాబాద్ బ్రాంచ్ సహకారంతో నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి,ప్రొఫెసర్ లింబాద్రి, ఛైర్మన్ టిఎస్సిహెచ్ఇ, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్ యాదవ్, ఓయు, ప్రొఫెసర్ పి. లక్ష్మీనారాయణ, రిజిస్ట్రార్, ఓయు, ప్రొఫెసర్ డి. ఒబుల్ రెడ్డి, ఛైర్మన్ ఐఎఎ హైదరాబాద్ బ్రాంచ్, సిఎ డి. ప్రేమ్నాథ్, సీనియర్ ప్రొఫెసర్ డి. చెన్నప్ప, హెడ్, డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ సెమినార్ డైరెక్టర్, ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి, సెమినార్ కన్వీనర్, జనరల్ సెక్రటరీ, ఐఎఎ, హైదరాబాద్ బ్రాంచ్, ప్రొఫెసర్ ఎం. గంగాధర్, డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ కామర్స్, ఇతర ప్రొఫెసర్లు ప్రొఫెసర్ ఇంద్రకాంతి శేఖర్, ప్రొఫెసర్ సంధ్యా రాణి, ప్రొఫెసర్ కవితా దేవి, ప్రొఫెసర్ టి. కృష్ణ కుమార్ (రిటైర్డ్) ప్రొఫెసర్ ఎం. సులోచన (రిటైర్డ్. ) ప్రొఫెసర్ పి. పురుషోత్తం రావు సెమినార్లో పాల్గొన్నారు. వాణిజ్య శాఖ నిర్వహించిన సెమినార్ వాణిజ్య శాఖకు చెందిన ఇతర అధ్యాపకులు, పరిశోధనా పండితులు, పరిశోధనా పర్యవేక్షకులు హాజరయ్యారు.స్వాగత ప్రసంగంలో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా అనలిటిక్స్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలతో అకౌంటింగ్ యొక్క మారుతున్న ప్రకృతి దృశ్యంపై వాణిజ్య విభాగం అధిపతి సీనియర్ ప్రొఫెసర్ డి. చెన్నప్ప నొక్కి చెప్పారు. నగర పోలీస్ కమిషనర్ కొత్తకోటశ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థలు మరియు సైబర్ నేరాలలో సాంకేతిక సమైక్యత స్థితి గురించి అవగాహన కల్పించారు.సెమినార్ కన్వీనర్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి తన సందేశంలో ఆర్థిక నివేదికల నాణ్యతను ఆటోమేట్ చేయడం, క్రమబద్ధీకరించడం, మెరుగుపరచడంలో సాంకేతికత పాత్ర యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. టిఎస్సిహెచ్ఇ ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి, అకౌంటింగ్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ యొక్క అనువర్తనం యొక్క ప్రాముఖ్యతను ఎత్తిచూపారు. మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచి ఉపయోగం కోసం ఉపయోగించాలని విద్యార్థులను కోరారు.మార్కెట్ యొక్క ప్రస్తుత అవసరాలను తీర్చడానికి వివిధ విద్యా నేపథ్యాల విద్యార్థులను కామర్స్ కోర్సులో చేరడానికి అనుమతించడంలో విశ్వవిద్యాలయం చేస్తున్న ప్రయత్నాలు గురించి ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి. రవీందర్ తెలియజేశారు.సెమినార్ నిర్వహించిన శాఖను విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. లక్ష్మీనారాయణ, ప్రొఫెసర్ పి. పురుషోత్తం రావు అభినందించారు.ప్రొఫెసర్ ఎం. సులోచన (రిటైర్డ్) అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, స్థిరమైన అకౌంటింగ్ పద్ధతులతో నవీకరించడానికి విద్యార్థులను ప్రేరేపించారు. ముఖ్య వక్త, సిఎ డి.ప్రేమంత్, వాణిజ్యం, వైద్యం, శాస్త్రం, ఆహారంలో సాంకేతిక పరిజ్ఞానం యొక్క ప్రాముఖ్యతను మరియు వ్యాపార రిపోర్టింగ్ పద్ధతుల్లో నిరంతర నియంత్రణల పర్యవేక్షణను వివరించారు.నిపుణులతో సంభాషించడం ద్వారా నేర్చుకోవడం యొక్క ప్రాముఖ్యతను ప్రొఫెసర్ డి. ఓబుల్ రెడ్డి చెప్పారు.ఇండియన్ అకౌంటింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు సీనియర్ ప్రొఫెసర్ అప్పారావు మాట్లాడుతూ అకౌంటింగ్ లో సాంకేతిక సమైక్యత అనేది ఈనాటి క్రమం అని అన్నారు. ప్రొఫెసర్ టి. కృష్ణారెడ్డి (రిటైర్డ్) వారు ఎలా ఉన్నారో తమను తాము అంగీకరించమని విద్యార్థులను ప్రోత్సహించారు.ప్రొఫెసర్ ఎం. గంగాధర్ సెమినార్ యొక్క ప్రస్తుత అంశం అన్ని రంగాలకు అనుసంధానించబడిందని నొక్కిచెప్పారు మరియు ఈ విభాగం చేసిన కృషిని ప్రశంసించారు.పరిశోధనా పండితుడు కె. ప్రీతి ధన్యవాదాలు తెలుపుతూ ప్రారంభ సెషన్ ను ముగించారు.




## తల్లి తండ్రి చనిపోయిన పిల్లలకు ఉపాధ్యాయులు తనతో చదువుకున్న కొంతమంది మిత్రుల ద్వారా ఆర్థిక సాయం

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలోని తుక్కాపురం గ్రామానికి చెందిన యాట పాండు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. అతని భార్య ఆరు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించింది. వారి పిల్లలు ముగ్గురు అమ్మాయిలు అనాథలయ్యారు. ఈ సంఘటన పట్ల తుక్కాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులిగిల్ల నర్సయ్య గారు మానవత్వంతో స్పందించి మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు తనతో చదువుకున్న కొంతమంది మిత్రుల ద్వారా ఆర్థిక విరాళాలను సేకరించి పాండు యొక్క పిల్లలకి పోస్ట్ ఆఫీస్ లో 36వేల రూపాయలను ఫిక్స్డ్ డిపాజిట్ చేసి ఆ పిల్లలకి పాస్ పుస్తకాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాండు యొక్క పిల్లలు యాట ప్రసన్న, యాట అక్షర మరియు వారి అమ్మమ్మ తాతయ్యలు అండాలు, మల్లయ్య లు పాల్గొనడం జరిగింది.

# అంగన్వాడి సెంటర్లో గ్రాడ్యుయేషన్ డే



చింతపల్లి, వార్తమిర్రర్ ఏప్రిల్ 26చింతపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి సెంటర్లో శుక్రవారం నాడు గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో పిల్లలు అట, పాటలతో అలరించారు. గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి సిడిపిఓ లావణ్య కుమారి హాజరై పిల్లలందికీ అభివృద్ధి నివేదికలు ఇవ్వడం జరిగింది, అన్నప్రసన్న కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో సిడిపిఓ లావణ్య , సూపర్వైజర్ సుగుణ, అంగన్వాడి టీచర్లు జల్ద పద్మావతి,అంజలి, వసీమ బేగం ఆయాలు పుల్లమ్మ, యాదమ్మ, సల్మా బేగం, హసీనా, తల్లులు, పిల్లలు హాజరయ్యారు .




## ప్రభుత్వ రికార్డులు తనిఖీకి కెమెరా, వీడియో, నిపుణుల సాయం తీసుకోవాలి

### ఆర్టీఐ రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్



దేవరకొండ ఏప్రిల్ 26 వార్త మిర్రర్ :సమాచార హక్కు చట్టం-2005ప్రభుత్వ కార్యాలయంలో రికార్డులు తనిఖీకి కెమెరా, వీడియో, నిపుణుల సాయం తీసుకోవచ్చు అని ఒక ప్రకటనలో ఆర్టీఐ రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రికార్థుల తనిఖీ సందర్బంగాదరఖాస్తుదారు కెమెరాలు, వీడియో ఫిల్ములు వినియోగించవచ్చని సిఐసి/డబ్ల్యూబీ/ఏ/ 2006/ 00144 ల కేంద్ర సమాచార చీఫ్ కమిషనర్ వజహాత్ హబీబుల్లా తీర్పు ఇచ్చారు అని ఆయన తెలిపారు. దరఖాస్తుదారుడు కావాలనుకుంటే రికార్డులను ఫొటోలు, వీడియో తీసుకోవచ్చు అని కేంద్ర సమాచార కమిషన్ తీర్పు సంఖ్య: సిఐసి/ఏటీ/సి/2006/00069 ద్వారా రికార్డుల్లోని సమాచారాన్ని అర్థం చేసుకునేందుకు నిపుణుల సాయం తీసుకోవచ్చు అని కేంద్ర సమాచార కమిషన్ సిఐసి/ఎస్ జి/ఎ/2009/000601/3306 ఉపయోగ పడుతుంది అని ఆయన అన్నారు.తనిఖీ అనంతరం దరఖాస్తుదారు రికార్డుల్లోని పత్రాల నకలు అవసరమైతే ప్రజా సమాచారా అధికారి నిర్ధాషిత రుసుం తీసుకుని దరఖాస్తుదారు కోరిన సమాచారాన్ని తప్పాక ఇవ్వాల్సిందే అని కేంద్ర సమాచార కమిషన్ 2011/001733/13970 వారు తెలియజేశారు.దారిద్ర్యరేఖకు దిగువున ఉన్నవారు రికార్థుల తనిఖీకి ఉచితంగా చేసుకోవచ్చు అని అందుకు సంబందించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషన్ అప్పీల్ సంఖ్య :2028/ఐసి-డిర్/2008 తీర్పు ఇచ్చింది అని ఆయన తెలిపారు. సమాచార కమిషనర్ సలహాలు సూచనలు కొరకు ఈ నెంబరు కు 9885122005 సంప్రదించాలని ఆయన కోరారు..



## చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ ఆత్మకూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం

భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారి ఆదేశానుసారం ఎన్నికల ప్రచారాన్ని శుక్ర వారం ఉదయం 08:32 గం.లకు ఆత్మకూరు గ్రామ ఆరాధ్య దైవం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి గారు మరియు తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నాగేష్ గార్ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొదటి వార్డు నుండి ఇంటింటికి తిరిగి,పాంచ్ న్యాయ్ గ్యారంటీలను వివరిస్తూ ఎన్నికల ప్రచారం ప్రారంబించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు పోతగాణి మల్లేశం గౌడ్,గుండేగాని ఐలయ్య,ఎద్దు వెంకన్న,నోముల వెంకట్ రెడ్డి,మురారిశెట్టి మల్లేశం,దొంతరబోయిన భాస్కర్,కోరె మల్లేష్,కనకయ్య,అశోక్,తవితి రాములు,వెంకన్న, వెంకటేశ్వర్లు, ఎలగందుల సైదులు,పాశం అనంత రేడ్డి,పిన్నింటి మోహన్ రెడ్డి,నోముల యాదగిరి,బొబ్బల అంజి రెడ్డి,రంగ శ్రీను, ఆలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మొలుగూరి రాజు,సత్యనారాయణ,బూడిది శేఖర్,దీగోజు శ్రీను,గట్టు శేఖర్,బాసని శంకర్,చేపూరి సాయి,కోరే యాదయ్య,మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు .



## శ్రీనివాస దంత వైద్యశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ ఏప్రిల్ 26 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా శ్రీనివాస నూతన దంత వైద్యశాలను ప్రారంభించి,యజమానికి శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్.అనంతరం ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహా,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల వెంకటయ్య,డిండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, ఎంపీటీసీ బిక్కు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

### యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు .జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏప్రిల్ 27 .2001 నాడు తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పుట్టి తెలంగాణ నిర్మాణం కోసం పార్టీ అహర్నిశలు పార్టీ కృషి చేసింది, తెలంగాణ రాష్ట్ర సమితి, భారత రాష్ట్ర సమితిగా పరిణితి చెంది రైతుల కోసం, శ్రామికుల కోసం, కర్షకుల కోసం ,బడుగు బలహీన వర్గాల కోసం ,పేద వర్గాల కోసం ,వారి అభివృద్ధి కోసం, భారత రాష్ట్ర సమితి పోరాటం కొనసాగిస్తుందని అన్నారు, రానున్న రోజుల్లోనూ పార్టీ తెలంగాణ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూనే ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు, కేసీఆర్ రాష్ట్రంలో అమలుపరచిన అద్భుత, సంక్షేమ పథకాలని దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఉద్దేశంతో భారత రాష్ట్ర సమితి ఆవిర్భవించిందని అన్నారు.ఇకముందు త్వరలో కేసీఆర్ సేవలు దేశవ్యాప్తంగా కొనసాగుతాయని నమ్మకం తెలంగాణ ప్రజలకు ఉంది అని అన్నారు జిల్లా నాయకులు తాజ్పూర్ శ్రీనివాస్

## బావిలో ఈత కొట్టడానికి వెళ్లి తండ్రి కొడుకు ఇద్దరు మృతి



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం రాయపల్లి గ్రామానికి చెందిన బోడ నరేష్,అతని కుమారుడు సాయి 10 చాడ గ్రామంలో బంధువులు ఇంటికి పండుగకి వెళ్లి.ఇంటి పక్కనే ఉన్న బావిలో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు తండ్రి కొడుకులు ఇద్దరు మరణించారు.మృతి చెందిన బాలుడు సాయి ఆత్మకూరు ఉన్నత పాఠశాలలో 6 వ తరగతి చదువుతున్నాడు.మృతుడు నరేష్ గతంలో చాలా రోజులు ఆత్మకూరు రాంనగర్ కాలనిలో నివాసం ఉండి మేస్త్రి పని చేసుకునేవాడు.

## అమ్మ ఆదర్శ పథకం ద్వారా ఎంపికైన పాఠశాలల్లో పనులు వేసవిలో పూర్తి చేయాలి లిడిఇఓ బిక్షపతి



మిర్యాలగూడ, ఏప్రిల్ 26:-( వార్త మిర్రర్) అమ్మ ఆదర్శ పాఠశాల కింద అన్ని పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా అన్ని పనులు వేసవి సెలవుల లోపు పూర్తి చేయాలని నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి బి.బిక్షపతి కోరారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని యాద్గార్ పల్లి ప్రాథమిక పాఠశాలలో మూత్రశాలల ఆధునికీకరణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. టైల్స్, బేసిన్స్ నాణ్యమైన కంపెనీ ద్వారా మాత్రమే కనుగోలు చేయాలని పేర్కొన్నారు. పాఠశాల పునః ప్రారంభం నాటికి విద్యుద్దీకరణ, తాగునీటి సౌకర్యం, మైనర్ రిపేర్లు, మూత్రశాలల ఆధునికీకరణ, అవసరాన్ని బట్టి నూతన మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయంతో తరచుగా పాఠశాలలు సందర్శించి పనులు పర్యవేక్షించాలని ఆదేశించారు. మిర్యాలగూడ మండలంలో పనులు వేగవంతంగా చేయిస్తున్న పంచాయతీరాజ్ ఎఇ ఆదినారాయణను అభినందించారు. ఆయన వెంట మండల విద్యాధికారి ఎం .బాలాజీనాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

# నలగొండ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎన్నికల సన్నాహక సమావేశం

**సమావేశానికి హాజరైన కుందూరు జానారెడ్డి, రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బాలు నాయక్**

**లక్షకుపై చిలుకు మెజార్టీ అందించాలి.**

**ఎమ్మెల్యే బాలు నాయక్.**





చింతపల్లి, వార్తమిర్రర్ ఏప్రిల్ 26 నల్లగొండ జిల్లా పేరు దేశ చరిత్రలో మారు మ్రోగే విధంగా నల్లగొండ పార్లమెంటు అభ్యర్థి కుందూర్ రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, దేవరకొండ నియోజకవర్గం నుండి లక్ష కు పై చిలుకుగా మెజార్టీ ఓట్లు సాధించడమే లక్ష్యంగా కార్యకర్తలు కార్యోన్ముఖులై మన లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండల కేంద్రంలోని నల్గొండ పార్లమెంటు ఎన్నికల సమావేశం నిర్వహించడం జరిగింది. చింతపల్లి మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం అధ్యక్షతన సమావేశం కొనసాగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుందూరు జానారెడ్డి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సిపిఐ జిల్లా నాయకులు ఉజ్జిని యుగంధర్ రావు, నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి హాజరై కార్యకర్తల ను ఉద్దేశించి వారు మాట్లాడారు. దేవరకొండ నియోజకవర్గంలో 10 సంవత్సరాలు పరిపాలించిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం నక్కల గండి,డిండి ప్రాజెక్టులను పూర్తి చేయలేక పోయిందని రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్న చందంగా బి ఆర్ ఎస్ ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి నక్కల గండికి కేటాయించిన నిధులతోనే కొంతవరకు పూర్తి అయిందని బిఆర్ఎస్ ప్రభుత్వం మన ప్రాంత ప్రాజెక్టుకు నయా పైసా కేటాయించలేదన్నారు. అసంపూర్తిగా నిలిచిన ప్రాజెక్టు ను కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తిచేసి దేవరకొండ ప్రాంతాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. నల్లగొండ జిల్లా సమస్యలను పార్లమెంట్లో వినిపించడానికి ఎంపీగా కుందూర్ రఘువీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల బరిలో నిలబెట్టడం జరిగిందన్నారు. అందుకోసంతన గెలుపు కోసం ఏ విధంగా కృషిచేసి అత్యధిక మెజార్టీ అందించారో అదేవిధంగా ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డికి దేవరకొండ నియోజకవర్గం నుండి లక్షకు పైచిలుకు మెజార్టీ అందించి మన లక్ష్యాన్ని సాధించుకోవాలన్నారు. అందుకు ప్రతి ఒక్క కార్యకర్త కంకణ బద్దలై పనిచేసే విజయ దుందిబి మ్రోగించి దేవరకొండ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పరుచుకుందామన్నారు. అనంతరం పార్లమెంట్ అభ్యర్థి కుందూర్ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ డిండి, నక్కల గండి ఎత్తిపోతల పథకాలను పూర్తి చేయడమే నా లక్ష్యమని, దేవరకొండ నియోజకవర్గం సస్యశ్యామలం కావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఎన్నికలకు 15 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని కార్యకర్తలు అంతా కార్యోన్ముఖులై సైనికుల్లాగ పని చేయాలన్నారు. తిరగబడి చరబడ్డ తెలంగాణ సాధించుకుని దొంగల చేతిలో పెట్టామని 10 సంవత్సరాల కాలంలో బిజెపి, టీఆర్ఎస్ నాయకులు తెలంగాణని ఎవరి వాటావారు పంచుకొని దగా చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరో మారు ప్రజలను మోసం చేసేందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఓట్లభిక్ష కోసం భిక్షాటన చేస్తున్నారని అన్నారు. ఏ ఒక్కరోజు సచివాలయానికి వచ్చి ప్రజల బాగోగులను చూసుకోని కేసీఆర్ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగించారన్నారు. ప్రజలు వారి పరిపాలనను అసహ్యించుకొని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఎన్నికల ముందే బయటకు వెళ్లే కేసీఆర్ మిగతా రోజుల్లో ప్రజా సమస్యల వారికి గుర్తుకురావా అని ప్రశ్నించారు. వారు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని దేశంలో ప్రధానమంత్రి రాహుల్ గాంధీ కాబోతున్నారని అందుకు మనమంతా సిద్ధంగా ఉండి మనకు కేటాయించిన ఎంపీ స్థానాలను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కార్యకర్తలకు ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు, దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ ఆలంపల్లి నరసింహ్మా, ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్,డిసిసి ఉపాధ్యక్షులు డి సంజీవరెడ్డి, జాల నరసింహ్మారెడ్డి , వేణుధర్ రెడ్డి వైస్ ఎంపీపీ యాచారం యాదగిరి గౌడ్, ఎంపీటీసీ సదానందం, వడిత్యా దేవేందర్ నాయక్, సిరాజ్ ఖాన్, గుంజ రేణుక, జ%శీ%గిటి నరసింహ్మా యాదవ్, దొంత%శీ% వెంకటనరసింహ్మారెడ్డి, ముచ్చర్ల యాదగిరి, రవినాయక్, హరి నాయక్, ఉజ్జిని యుగంధర్ రావు, ఎరుకల వెంకటయ్య గౌడ్, ఎస్ శత్రజ్ఞు రాజు, గడ్డం పురుషోత్తం రెడ్డి, పి ఎ సి ఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, కో ఆప్షన్ సభ్యులు జహంగీర్, దాసరి శ్రీనివాస్ యాదవ్, కొర్ర రామ్ సింగ్ నాయక్, ఆంగిరేకుల గోవర్ధన్, మాస భాస్కర్, గోపిడి కృష్ణారెడ్డి, దోతి రెడ్డి, ఏవీ రెడ్డి, ముక్కామల వెంకటయ్య, రాజేష్ రెడ్డి, ఆర్ఎన్ ప్రసాద్, ఉప్పు శ్రీశైలం, మునుకుంట్ల శేఖర్ గౌడ్, కొప్పుల జంగయ్య గౌడ్, గున్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ హాజరై పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# వ్యాపారులకు వేధింపులు లేకుండా చూస్తాను



విశాఖపట్నం వార్త మిర్రర్ గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ హామీ తనను ఈ ఎన్నికల్లో గెలిపిస్తే గాజువాకలో వ్యాపార వ్యాపారులకు అధికారుల నుంచి వేధింపులు లేకుండా చూస్తామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి, గాజువాక అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ హామీ ఇచ్చారు. గాజువాక వర్తక సంఘం, కళాశీల సంఘం ఆత్మీయ సమావేశం శుక్రవారం గాజువాకలో జరిగింది .ఈ సమావేశానికి గాజువాక వర్తక సంఘం గౌరవాధ్యక్షులు తిప్పల నితీష్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇక్కడి కళాశీలకు సామాజిక భవనం యేర్పాటు చేయాలని కోరారు. వర్తకులకు, కళాశీలకు అండగా వుండాలని కోరారు.సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో జగన్మోహనరెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలు గుర్తుంచుకోవాలని అన్నారు. తన తండ్రి గురునాథరావు, తిప్పల చినప్పారావు కళాశీలకు,వర్తకులకు అండగా నిలబడ్డారని చెప్పారు. అధికారుల నుంచి వేధింపులు లేకుండా చూడాలన్నది వర్తకుల ప్రధాన కోరిక అని, మళ్లీ ప్రభుత్వం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రెండోసారి కూడా వస్తుందని గాజువాక వ్యాపారులకు ఎటువంటి వేధింపులు లేకుండా చూసే బాధ్యత తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఇక్కడ తనను గెలిపిస్తే, మీ సొంత బిడ్డగా సహకారాన్ని అందిస్తామని అన్నారు. 40 సంవత్సరాలుగా ఈ ప్రాంతానికి గుడివాడ, తిప్పల కుటుంబాలు సేవలు అందించాయని అమర్నాథ్ చెప్పారు. ఎన్నికల్లో మీరు నన్ను ఆశీర్వదిస్తే ఈ ప్రాంత వాసులందరికీ కూడా అండగా నిలబడతానని అమర్నాథ్ భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ పేదల పార్టీ అని అన్నారు. ఇళ్లు లేని వారందరికీ ఇళ్లు ఇచ్చారు. రిక్షా తొక్కుకొని జీవించే వారి పిల్లలకు ఆర్థిక సహకారం అందించి, వారు విదేశాల్లో చదువుకునే అవకాశం కల్పించారు అని అన్నారు. ఇలాంటి ప్రభుత్వం పది కాలాలు వుండాలని అన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్మోహనరెడ్డి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలని నాగిరెడ్డి చెప్పారు.మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి మాట్లాడుతూ గాజువాకలో కళాసిలు, వ్యాపారులు అభివృద్ధి చెందడానికి కారణం గుడివాడ గురునాథరావు, తిప్పల చిన్న అప్పారావు అని అన్నారు. గురునాథరావు ఈ ప్రాంతంలో పరిశ్రమలు తీసుకు వచ్చారు కాబట్టి చాలామందికి ఉపాధి లభించింది అని అన్నారు. పదవులు వున్నా లేకపోయినా తామంతా కళాశీలకు, వర్తకులకు అండగా ఉంటామని గురుమూర్తి రెడ్డి భరోసా ఇచ్చారు.కార్పోరేట్ వంశీరెడ్డి మాట్లాడుతూ వర్తక సంఘానికి బీజం వేసింది తిప్పల చిన్న అప్పారావు అని అన్నారు. ఈ ప్రాంతంలో వర్తకులకు, కళాశీలకు వెన్నంటి నిలిచిన నాయకుడు గుడివాడ గురునాథరావు అని ఇప్పుడు వారికి రక్షణ కల్పించే బాధ్యతను అమర్నాథ్ తీసుకుంటారని అన్నారు. ఈ ఎన్నికల్లో అమర్నాథ్ కు, బొత్స ఝాన్సీకి ఓటు వేసి గెలిపించాలని గురుమూర్తి రెడ్డి కోరారు. అమర్నాథ్ ను గెలిపిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి జరుగుతుంది. జగన్మోహనరెడ్డి కి అత్యంత సన్నిహితుడు అమర్నాథ్ కాబట్టి ఆయన్ని గెలిపించు కుంటే అందరి సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన చెప్పారు.మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య మాట్లాడుతూ అమర్నాథ్,బొత్స ఝాన్సీది వ్యాపారులను బెదిరించే మనస్తత్వం కాదని చెప్పారు.కార్పోరేట్ ఉరుకూటి చందు మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయంలోనే గాజువాక లోని వ్యాపారులకు కళాశీలకు రక్షణ లభించిందని చెప్పారు. వైసిపి మళ్లీ అధికారంలోకి వస్తుందని వ్యాపారుల ఇబ్బందులను తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా పనిచేస్తుందని చెప్పారు.76వ వార్డు ఇంచార్జ్, సింహాచలం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ దొడ్డి రమణ మాట్లాడుతూ రాజశేఖరరెడ్డి తనయుడుగా జగ్మోహన్ రెడ్డి ఏవిధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశారో, అలాగే గురునాథరావు మాదిరి అమర్నాథ్ గాజువాక నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గం పరిశీలకుడు దేవన్ రెడ్డి, పార్టీ నాయకులు, వ్యాపార సంఘాల నాయకులు మహేశ్వరరెడ్డి, మంగరాజు పాల్గొన్నారు.

## ల్ టైం హైకి ప్రపంచ సైనిక వ్యయం.. మన దేశమేమి తక్కువ కాదండోయ్.. ఎంత ఖర్చు పెడుతోందంటే



ఇటీవల కాలంలో ఏర్పడిన అనిశ్చిత పరిస్థితులు సైనిక వ్యయం విపరీతంగా పెరగడానికి కారణమవుతోంది. ప్రతి దేశం తమ బడ్జెట్లో ఎక్కువశాతం సైనిక వ్యయం కోసమే కేటాయిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు 2023లో కేవలం సైనిక సామర్థ్యం కోసం చేసిన ఖర్చు ఏకంగా 2,443 బిలియన్ల డాలర్లకు చేరింది. ఈ జాబితాలో అమెరికా అగ్రస్థానంలో కొనసాగుతోంది.ప్రతి దేశానికి తమ భూభాగం రక్షణకు సైనిక వ్యవస్థ అత్యవసరం. సైనికులతో పాటు అత్యాధునిక ఆయుధాలను సమకూర్చుకుంటుంటాయి. ఇందుకోసం ఖర్చు కూడా అధికంగా అవుతుంది. ప్రతి దేశానికి ఇది తప్పనిసరి అయినప్పటికీ ఇటీవల కాలంలో ఏర్పడిన అనిశ్చిత పరిస్థితులు సైనిక వ్యయం విపరీతంగా పెరగడానికి కారణమవుతోంది. ప్రతి దేశం తమ బడ్జెట్లో ఎక్కువశాతం సైనిక వ్యయం కోసమే కేటాయిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు 2023లో కేవలం సైనిక సామర్థ్యం కోసం చేసిన ఖర్చు ఏకంగా 2,443 బిలియన్ల డాలర్లకు చేరింది. ఈ జాబితాలో అమెరికా అగ్రస్థానంలో కొనసాగుతోందితాజా సర్వే ప్రకారం..ఇటీవల విడుదలైన ఒక తాజా సర్వే లో తెలిపిన వివరాల ప్రకారం మొత్తం ప్రపంచ సైనిక వ్యయం 2023లో 6.8 శాతం పెరిగింది. తమ ఆయుధ సంపత్తిని పెంచుకోవడానికి దేశాలు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయి. గ్లోబల్ మిలిటరీ వ్యయానికి సంబంధించి యూఎస్ఏ 916 బిలియన్ డాలర్లు, చైనా 296 బిలియన్ డాలర్లు, రష్యా 109 బిలియన్ డాలర్లు, మన దేశం 84 బిలియన్ డాలర్లు, సౌదీ అరేబియా 76 బిలియన్ డాలర్లు, యూకే 75 బిలియన్ డాలర్లు, జర్మనీ 67 బిలియన్ డాలర్లు, ఉక్రెయిన్ 65 బిలియన్ డాలర్లు, ఫ్రాన్స్ 61 బిలియన్లు డాలర్లు, జపాన్ 50 బిలియన్లు డాలర్లు ఖర్చుపెడుతున్నాయి. వీటిలో పాకిస్థాన్ 30వ స్థానంలో నిలిచింది. ఆ దేశం 8.5 బిలియన్ డాలర్లు వ్యయం చేస్తుంది.నాలుగో స్థానంలో భారత్..అమెరికా, చైనా, రష్యాల తర్వాత రక్షణ రంగానికి అధిక మొత్తంలో ఖర్చు చేసే నాలుగో దేశంగా భారత్ నిలిచింది. అయితే మన దేశంలో సైనిక పెట్టుబడిని పెంచుకోవడానికి కొన్ని సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తోంది. గణనీయమైన జీతం, పెన్షన్ బాధ్యతలు, సైనిక సామర్థ్యాలను పెంపొందించడానికి దీర్ఘకాలిక వ్యూహాల అమలులో కొన్ని ఆటంకాలు ఎదురవుతున్నాయి. మన సైనిక శక్తి ఆధునికీకరణ, అలాగే 1.4 మిలియన్ల సాయుధ దళాల సిబ్బందికి భారీ జీతం, పెన్షన్ బిల్లులు, సరైన ఇంటర్ సర్వీస్తో సైనిక సామర్థ్యాలను క్రమపద్ధతిలో నిర్మించడానికి దీర్ఘకాలిక ప్రణాళికలు లేకపోవడం వల్ల కొన్ని ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.పకడ్బందీగా చైనా..పొరుగు దేశం చైనా మాత్రం తన 2 మిలియన్ల సైన్యాన్ని శరవేగంగా ఆధునీకరిస్తోంది. భూమి, గాలి, సముద్రం అలాగే అణు, అంతరిక్షం, సైబర్ రేడిషనల్ డొమైన్లలో నూతన టెక్నాలజీతో దూసుకుపోతుంది. దానిలో భాగంగా ఈ ఏడాది సైనిక బడ్జెట్ ను గణనీయంగా పెంచింది. ఇది మన దేశం కంటే దాదాపు నాలుగు రెట్లు ఎక్కువ. చైనా తమ తూర్పు, దక్షిణ సముద్ర తీరాలతో పాటు తైవాన్ లో యూఎస్ నేతృత్వంలోని కూటమి జోక్యాన్ని నిరోధించడానికి సైనిక వ్యయం ఎక్కువగా ఖర్చు చేస్తుంది. భారత్తో 3,488 కిలోమీటర్ల వాస్తవ నియంత్రణ రేఖ వెంబడి కొన్నిసార్లు దూకుడుగా వ్యవహరించినా వెనక్కు తగ్గుతోంది. కానీ ఉద్రిక్తతలను తగ్గించడానికి నిరాకరిస్తోంది. ఇది హిందూ మహాసముద్ర ప్రాంతంలో నావికాదళ ఉనికిని క్రమంగా పెంచుతుంది.పెరుగుతున్న సైనిక వ్యయం..అమెరికా, యూరప్, మధ్యప్రాచ్యం, ఆఫ్రికా, ఆసియా ఓషియానియా అనే ఐదు భౌగోళిక ప్రాంతాలలో సైనిక వ్యయం పెరగడం 2009 తర్వాత ఇదే మొదటిసారి. ప్రపంచంలో శాంతిభద్రతల క్షీణతకు సైనిక వ్యయంలో ఈ పెరుగుదలే ప్రత్యక్ష నిదర్శనమని కొందరు భావిస్తున్నారు. యుద్ధ విమానాలు, జలాంతర్గాములు, హెలికాప్టర్ల తోపాటు ఆధునిక పదాతిదళ ఆయుధాలు, ట్యాంక్ వ్యతిరేక గైడెడ్ క్షిపణులు, రాత్రి పోరాట సామర్థ్యం తదితర వాటిలో మన దేశానికి కొంత కొరత ఉంది. మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..



## పలు వివాహ శుభకార్యాలలో పాల్గొన్న కంకణాల వెంకట్ రెడ్డి

చింతపల్లి, వార్తమిర్రర్ ఏప్రిల్ 26చింతపల్లి మండలంలో శుక్రవారం నాడు పలు వివాహాది శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి. గొడకొండ్ల ఎస్వీఆర్ గార్డెన్స్ లో జరిగిన పుప్పాల యాదమ్మ యాదయ్య కుమారుడు జగదీష్ మమతల వివాహం, గోడకొండ్లకు చెందిన శిరీష శివ గౌడ్, గొల్లపల్లి కి చెందిన మహేందర్ గౌడ్ బాలామణి, ప్రశాంతప్పుడు తండాకు చెందిన ప్రవీణ్ కుమార్ మౌనిక వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ పొగాకు శ్రీశైలం, కుంభం శ్రీశైలం గౌడ్, బాదేపల్లి నిరంజన్ గౌడ్ ,పందుల జగదీష్, నాగరాజు,మాచర్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ అభ్యర్థికి మద్దతుగా ఆరుట్లలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇంటింటి ప్రచారం

వార్త మిర్రర్ మంచాల, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఏప్రిల్ 26మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కి మద్దతుగా ఆరుట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలోని ఎల్లమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి గడపగడపకు భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి చెయ్యి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిస్తాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిన ప్రకారం అరు గ్యారంటీల పథకాలకు ప్రభుత్వం ఆమోదం తెలిపిన విషయం ప్రతిపక్ష పార్టీ లు గుర్తు చేసుకోవాలన్నారు అనవసరంగా ఆరు గ్యారంటీల పథకాలపై రాద్ధాంతం చేయడం మానుకోవాలన్నారు ఎన్నికల కోడ్ ముగియగానే ఆరు గ్యారంటీల పథకాలు అమలు చేయడానికి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సిద్ధంగా ఉన్నారు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మాట ఇస్తే మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ కానీ ప్రజలను మోసం చేసే పార్టీ కాదు అని సందర్భంగా నాయకులు అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొంగరవిష్ణువర్ధన్ రెడ్డి, కిసాన్ సెల్ మండలఅధ్యక్షులు కావలి బుగ్గరాములు, సీనియర్ నాయకులు సుంకరిపాండరి, ఎంపీటీసీకావలి శ్రీనివాస్, మాజి సర్పంచ్అనంగళ్ల యాదయ్య, పాక్స్ డైరెక్టర్ వెదిరె హన్మంత్ రెడ్డి, మండల్ మాజి కో ఆప్షన్ నెంబర్ ఎండి సలామ్, అధ్యక్షకార్యదర్శులు, రావులబాష డి.రమేష్ గుడ్డిమల్లి చంద్రయ్యముదిరాజ్ అంతటి రాజుగౌడ్ , మాదగోని జంగయ్యగౌడ్ , మార సురేష్,వి.వెంకటరమణారెడ్డి యసి సెల్ అధ్యక్షుల కె.బుగ్గరాములు బి.కృష్ణముదిరాజ్ వి.రమణారెడ్డి,ఎండి. గాలీబ్ ,ఎమ్. మాసయ్య గౌడ్, వస్పరి కుమార్ నూకం బాలరాజ్,టి.కృష్ణ, చిదం ఐలయ్య, అర్లశ్రీకాంత్, వెదిరె సి కిందర్ రెడ్డి,మంకు శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్అధ్యక్షులు డి.అశోక్, ఎల్.జంగారెడ్డి, చీమర్ల గిరి, నూకం లింగస్వామి, మంకు యాదయ్య, చీమర్లగణేష్, మారశంకర్, బుడిగేలపరమేష్, చీమర్ల లక్షమయ్య, జోగుజంగయ్య, అనంగళ్లపెంటయ్య,చీమర్ల నర్సింహ్మా, తిమ్మగళ్లదుర్గయ్య, చీమర్ల గాలయ్య తదితర కార్యకర్తలు భారీ ఎత్తు



# చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తాం

**కార్నర్ మీటింగ్ లో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి**

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఏప్రిల్ 26 భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నాయకత్వంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం నుండి రాత్రి 8 గంటల వరకు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అనంతరం అంబేద్కర్ చౌరస్తా లో కార్నర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ కథ ముగిసిందని కూతురు కవిత తో పాటు కెసిఆర్ కూడా జైలు పోవడం ఖాయమన్నారు. మా కుటుంబ సభ్యులు ఎవరు ఎంపీ టికెట్ ఆశించలేదని, చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తానని మాట ఇచ్చానని భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో 3లక్షల మెజారిటీతో గెలిపించుకుంటామని, హరీష్ రావు రాజీనామా చేస్తానని దొంగ మాటలు మాట్లాడే ముందు తన మామ కేసీఆర్ దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని లేకపోతే తల కోసుకుంటానని చెప్పిన మామ తలను ముందు తీసుకురావాలని తర్వాతే ఆరు పథకాల గురించి మాట్లాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మైపాల్, సీనియర్ ఈసీ శేఖర్ గౌడ్, మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ కప్పరి స్రవంతి చందు, వివిధ మండలాల అధ్యక్షులు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్నర్ మీటింగ్ ను విజయవంతం చేయడం జరిగింది.



## పెళ్లినాటి గౌనుకు కొత్త అందాలు

### సమంత క్రేజీ నిర్ణయం

స్టార్ నటి సమంత గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన అందం, అభినయంతో కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న సామ్ తెలుగు, తమిళం, హిందీ భాషల్లో నటించి టాప్ హీరోయిన్‌గా ఎదిగింది. కాగా, గత కొన్ని రోజులగా మయోసైటిస్ కారణంగా సామ్ సినిమాలకు కాస్త బ్రేక్ తీసుకుంది. కానీ, సోషల్ మీడియా వేదికగా మాత్రం తరచూ అభిమానులతో టచ్‌లోనే ఉంటూ వ్యక్తిగత విషయాలను షేర్ చేసుకుంటోంది. తన పెళ్లినాటి గౌనును రీమోడలింగ్ చేయించి ఓ అవార్డు కార్యక్రమంలో ధరించింది. ప్రస్తుతం సామ్ నిర్ణయం చర్చనీయాంశమవుతోంది. సమంత 2017లో నాగచైతన్యను ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే, పెళ్లైన నాలుగేళ్లకే వీరు విడిపోయారు. ఇక అప్పుడు వీరి వివాహం హిందూ, క్రిస్టియన్ సంప్రదాయాల్లో జరిగింది. క్రైస్తవ పద్ధతిలో జరిగిన వివాహానికి ప్రత్యేకంగా వైట్ గౌన్‌ను సామ్ డిజైన్ చేయించుకుంది. ఆ గౌనును ఇప్పుడు బ్లాక్ కాక్‌టైల్ స్ట్రాప్‌లెస్ గౌనుగా మార్చేసింది. ముంబై వేదికగా జరిగిన 'ఎల్లే సస్టైనబిలిటీ అవార్డుల' కార్యక్రమంలో ఆ బ్లాక్ గౌనును ధరించి స్టేజ్‌పై మెరిసింది. ఇందుకు సంబంధించిన ఫొటోలను సామ్ తన ఇన్‌స్టా ఖాతాలో షేర్ చేసింది. తనకెంతో ఇష్టమైన గౌనును రీమోడలింగ్ చేయించి ఈ కార్యక్రమం కోసం ఉపయోగించినట్లు తెలిపింది. తన అలవాట్లను మార్చుకోవడం, జీవనశైలిని మరింత స్థిరంగా చేసుకోవడంలో పాత దుస్తులను రీమోడలింగ్ చేయించడం కూడా ఒకటని పేర్కొంది. ప్రస్తుతం ఈ ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి.



## చక్కనమ్మ ఇన్నర్ సొగసు చూడతరమా

కింగ్ నాగార్జున- అల్లరి నరేష్- రాజ్ తరుణ్ మల్టీస్టారర్ %-%నా సామి రంగ%-%లో కుమారి పాత్రలో రుక్షార్ థిల్లాన్ అద్భుతంగా నటించి మెప్పించింది. కుర్రకారు హార్ట్ బీట్ గా మారింది రుక్షార్. తనదైన అందం ఎనర్జీతో ఊపు తెచ్చిందని చెప్పాలి. ఈ సినిమాలో రాజ్ తరుణ్ సరసన రుక్షార్ నటించింది. తన సినిమా ప్రచారంలో రుక్షార్ ఎంతో నిజాయితీగా కనిపించింది.ఇదిలా ఉంటే టాలీవుడ్ లో అగ్రనాయికగా ఎదగాలనేది రుక్షార్ థిల్లాన్ ఆశ. కానీ ఆరంభం యువహీరోలతోనే అవకాశాలొచ్చాయి. నిరీస్ సరసన ఏబిసిడిచిత్రంలోను ఈ బ్యూటీ నటించినా దాని ఫలితం ఏమిటో తెలిసిందే. టాలీవుడ్ లో తన కల ఇప్పట్లో నెరవేరేట్టు లేదు. అయినా నిరాశ చెందక రుక్షార్ కొన్ని వరుస ఫోటోషూట్లతో తెలుగు యువతను టీజ్ చేస్తోంది. ముఖ్యంగా ఈ బ్యూటీ ఇన్నర్ అందాల ఎలివేషన్ మతులు చెడగొడుతోంది. దానిని కవర్ చేస్తూ ఒక ఫుల్ స్లీవ్స్ షర్ట్ ని ధరించింది రుక్షాన్. కుర్రబ్యూటీ స్పీడ్ చూస్తుంటే ఆగేట్టు లేదు. తీక్షణంగా సూటిగా కొంటెగా వలపు బాణాలను గురి చూసి విసురుతున్న రుక్షార్ ని సోషల్ మీడియాల్లో భారీగానే నెటిజనులు అనుసరిస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. రుక్షార్ నటించే తదుపరి చిత్రానికి సంబంధించిన వివరాలను ఇంకా వెల్లడించాల్సి ఉంది.



## శృతి హాసన్.. ఈ గ్లామర్ డోస్ అస్సలు తగ్గట్లే..

సౌత్ ఇండియాలో స్టార్ హీరోయిన్ గా దూసుకుపోతున్న అందాల భామ శృతి హాసన్. ఈ అమ్మడు గత ఏడాది సలార్ సినిమాతో ప్రేక్షకుల ముందుకి వచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ప్రస్తుతం ఆమె చేతిలో సలార్ 2తో పాటు అడవిశేష్ తో చేస్తోన్న డెకాయిట్ మూవీ ఉంది. ఇవి కాకుండా మరికొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నట్లు తెలుస్తోంది. కమల్ హాసన్ వారసురాలిగా ఆమె సినీ అరంగేట్రం చేసింది. తెలుగులో అనగనగా ఒక ధీరుడు సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. అయితే ఆమెకి సక్సెస్ లభించింది మాత్రం గబ్బర్ సింగ్ మూవీతోనే. పవన్ కళ్యాణ్ కి జోడీగా ఈ సినిమాలో శృతి హాసన్ నటించింది. ఈ మూవీ తర్వాత శృతి హాసన్ వెనక్కి తిరిగి చూసుకునే పరిస్థితి లేకుండా వరుసగా అవకాశాలు సొంతం చేసుకుంటూ స్టార్ హీరోయిన్ గా మారిపోయింది.

తెలుగు, తమిళ్ భాషలలో స్టార్ హీరోలు అందరితో కూడా శృతి హాసన్ జతకట్టింది. గత ఏడాది సీనియర్ స్టార్ హీరోలైన మెగాస్టార్ చిరంజీవితో వాల్తేరు వీరయ్యలో నటించింది. బాలయ్యతో వీరసింహారెడ్డి మూవీ చేసింది. ఈ రెండు సినిమాలు సూపర్ హిట్ అయ్యాయి. 2023లో మొత్తం హ్యాట్రిక్ హిట్స్ శృతి హాసన్ ఖాతాలో చేరాయి. అయితే శృతి హాసన్ కి అవకాశాలు వస్తున్న కూడా ఈమె మాత్రం గ్యాప్ తీసుకుంటూ సెలక్టివ్ గా సినిమాలు చేస్తోంది.

అయితే సోషల్ మీడియాలో మాత్రం శృతి హాసన్ చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఆమెకి మిలియన్స్ లో ఫాలోవర్స్ ఉన్నారు. రెగ్యులర్ గా ఇన్ స్టాగ్రామ్ లో అప్డేట్స్ షేర్ చేస్తూ ఉంటుంది. ఎప్పటికప్పుడు హాట్ హాట్ ఫోటోలని పంచుకుంటుంది. ఈ ఫోటోలకి లక్షల్లో లైక్స్ వస్తాయి. తన బాయ్ ఫ్రెండ్ శాంతనుతో కలిసి స్పెండ్ చేసిన పిక్స్ కూడా ఇన్ స్టాగ్రామ్ లో శృతి హాసన్ షేర్ చేసుకుంటూ ఉంటుంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038